Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 188 విశాఖపట్నం, 07 మే 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## నేత్రపర్వంగా అప్పన్న కళ్యాణం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవింద రాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.



విశాఖ ట్రాఫిక్ ఏసీపీ జోన్-2గా గేపు రాజీవ్ కుమార్

## అగనంపూడి టోల్‌గేట్ తొలగించండి

### విజయ సాయిరెడ్డికి తిప్పల వినతి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం ఎయిర్పోర్టులో వై విజయసారెడ్డి ని తిప్పల నాగిరెడ్డి కలిసి అగనంపూడి టోల్ ప్లాజా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల నగర ప్రజలుకు ,ఫార్మాసిటీ కంపెనీ వేలాది మంది ఉద్యోగులు, ముఖ్యంగా కిలోమీటర్ల దూరంలో ఉన్న అగనంపూడి, ఫార్మాసిటీ కాలనీ వాహనదారులు ఆర్థిక ఇబ్బంది, పొల్యూషన్ వల్ల, టోల్గేట్ వద్ద బారులు తీరి వాహనాలు నిలపడం వల్ల కాలయాపనతో చాలా ఇబ్బంది గురవుతున్నారు అనకాపల్లి- సబ్బవరం మధ్యలో ఉన్న జాతీయ రహదారులు తయారై అచ్చట టోల్ గేటు ప్రారంభించినప్పటికీ అగనంపూడి టోల్గేట్ కొనసాగించడం అన్యాయమని ఉక్కు నిర్వాసితులో త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వం రంగంలోనే నడవాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది.

వై విజయసాయిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో కి రాక ముందు నుండి తిప్పల నాగిరెడ్డి మరియు అగరంపూడి అభివృద్ధి కమిటీ అగనంపూడి టోల్ ప్లాజా తొలగించమని పోరాటం చేస్తున్నారని నా దృష్టికి పలుమార్లు వచ్చారని తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్యేగా స్టీల్ ప్లాంట్ కొరకు అగనంపూడి టోల్ ప్లాజా విషయమై తరచూ నాతో మాట్లాడుతుంటారని గాజువాక బార్ అసోసియేషన్ కృషితో అప్పుడు హైకోర్టులో (మిగతా 2లో)

## తిరుపతి వెంకన్నకు 8 కోట్లతో సరికొత్త హారం



### ఎస్ఎస్‌సీలో తనిష్కకు 591 మార్కులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సింహాచలం గోశాల వద్ద నివసిస్తున్న నిట్టా కిరణ్‌కుమార్, గాయత్రి దంపతుల కుమార్తె ఎన్.శ్రీ సాయి చందన తనిష్క 591 మార్కులు సాధించి విశాఖలో టాపర్‌గా నిలిచింది.

## ఏపీ పదో తరగతి ఫలితాల విడుదల.. బాలికలదే పైచేయి!

ఏపీలో పదో తరగతి పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 6,05,052 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా... వీరిలో 72.26 శాతం మంది ఉత్తీర్ణతను సాధించారు. 3,09,245 మంది బాలురు... 2,95,807 మంది బాలికలు పరీక్షలు రాశారు. వీరిలో 69.27 శాతం మంది బాలురు పాస్ అవ్వగా... 75.38 శాతం మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. పదో తరగతి పరీక్షల్లో బాలికలే పైచేయి సాధించారు.

933 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణతను సాధించాయి. ఉత్తీర్ణతలో పార్వతీపురం మన్యం జిల్లా (87.47 శాతం) తొలిస్థానంలో నిలవగా... చివరి స్థానంలో నంద్యాల జిల్లా (60.39 శాతం) నిలిచింది. ఏపీ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అత్యధికంగా 95.25 శాతం ఉత్తీర్ణత వచ్చింది.

జూన్ 2 నుంచి 10వ తేదీ వరకు (మిగతా 2లో)

## మరో 3 రోజులు వర్షాలు

1) నైరుతి బంగాళాఖాతం అనగా తమిళనాడు తీరంలో నిన్నటి ఉపరితల ఆవర్తనం ఏర్పడింది.అది ఇపుడు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ & 5.8 కి.మీ ఎత్తులో ఈరోజు అదే ప్రాంతము లో అనగా నైరుతి బంగాళాఖాతం మరియు ఉత్తర తమిళనాడు తీరంలో కొనసాగుతున్నది.

2) ఆగ్నేయ బంగాళాఖాతం దాని పరిసరాలలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి కేంద్రీకృతమై ఉన్నది అది ఈరోజు 6వ తేదీ మే, 2023 ,0830 IST వద్ద మధ్య ట్రోపో ఆవరణం వరకు విస్తరించినది. దీని ప్రభావంతో అదే ప్రాంతంలో మే 8, ఉదయం నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది ఆగ్నేయ దిశగా కదిలి మే 9న బంగాళాఖాతం లో అదే ప్రాంతము లో తుపానుగా మారే అవకాశం ఉంది. ఈ వాయుగుండం దాదాపు ఉత్తరం వైపు పయనిస్తూ మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించును .

**రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు :-**

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం :-

**శనివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది.

**ఆదివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది

**సోమవారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-**

**శనివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది.

**ఆదివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది

**సోమవారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది

**రాయలసీమ :-**

**శనివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది

భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది .

ఉరుముల తో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవంచే అవకాశంఉంది.

**ఆదివారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది

**సోమవారం** : తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది.




## సాముగరిడి వేడుకలలో శ్రీ భరత్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మన సాంప్రదాయ కళలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎంతో గొప్పవి, వాటిలో సాము గరిడి ఒకటి అని గీతం యూనివర్సిటీ ఛైర్మన్ శ్రీ భరత్ అన్నారు. రుషికొండ ఒమ్మివాని పాలెం కు చెందిన ఒమ్మి గడ్డన్న సేవ గరిడి పాలకొలువు, అచ్చుపూత కార్యక్రమం శనివారం ఘనంగా జరిగాయి. అచ్చుపూత కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతం ఛైర్మన్ శ్రీ భరత్ ముందుగా ఇక్కడ ఊరి దేవుడి ఇంట్లో లక్ష్మీనరసింహస్వామి వారికి పూజలు చేశారు. అనంతరం ఊరి గరిడి ఎద్దును దర్శించుకున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాము గరిడీ మన అధ్యాత్మిక సాంప్రదాయ కలలో ఒకటి అన్నారు. గరిడీతోపాటు తౌడు పెద్దును లక్ష్మీ నరసింహ స్వామి గా భావిస్తారని చెప్పారు. అచ్చు పూత కార్యక్రమంలో పాల్గొని స్వామి ని దర్శించుకోవడం తొలిసారి అన్నారు. ఇటువంటి గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉం దని చెప్పారు. కార్యక్రమం నిర్వా హకుడు ఒమ్మిగడ్డ మాట్లాడుతూ తమ పూర్వీకులు, తాతల కాలం నుంచి వస్తున్న గొప్ప ఆచారం సాము గరిడీ అన్నారు . తమ కు టుంబానికి ఒక గరిడి , ఎద్దు కలిగి ఉండడం ఆనవాయితీగా వస్తుం దన్నారు . పాత ఎద్దు కాలం చేస్తే , దాని స్థానం లో కొత్త ఎద్దును తీసుకువచ్చి పాలకొలువు , అచ్చుపూతా కార్యక్రమాలు వైభవంగా రెండు రోజులు పాటు నిర్వహించి సింహాద్రి అప్పన్న ప్రతిరూపంగా కొలుస్తామన్నారు. అచ్చు పూత కార్యక్రమం జరిగిన తర్వాత నుంచి గరిడీ , ఎద్దుతో తామంతా ఆధ్యాత్మిక పూజా కార్య క్రమాల్లో పాల్గొంటామన్నారు. గరిడీ ఎద్దు సేవా కార్యక్రమాన్ని తామంతా సింహాద్రి అప్పన్న ప్రతిరూపాలుగా భావిస్తామన్నారు. పాలకొలువు, అచ్చుపూత కార్యక్రమాలకు నగరంతో పాటు అనకాపల్లి నుంచి 9 గరిడీలు వాటి ఎద్దులు పాల్గొని విజయవంతం చేశాయన్నారు. గీతం ఛైర్మన్ శ్రీ భరత్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఋషికొండతో (మిగతా 2లో)



విశాఖ సమాచారమ్

ఆదివారం 07-05-2023

# నీతిగల నేత ప్రకాశం

"నాన్నగారికి మందులు తీసుకురావాలి..ఓ ఐదు రూపాయలు ఉంటే సర్దుతారా..?" తన్నుకొస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ అడిగాడు ఆయన !

ఈ మాటలు అన్నది సాదా సీదా వ్యక్తి అయితే పెద్దగా ఆశర్యం ఉండేది కాదేమో !

కానీ ఐదు రూపాయలు చేబదులు అడిగిన వ్యక్తి టంగుటూరి ప్రకాశంరెండో కుమారుడు హనుమంతరావు !

అప్పు అడిగింది తుర్లపాటి కుటుంబరావుని !

సాక్షాత్తు ఒక రాష్ట్రాన్ని పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కొడుకు నోటినుంచి కన్నీటితో వచ్చిన మాటలు విన్న తరువాత ఎవరికైనా కంట తడి రాక మానదు !

ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలించిన టంగుటూరి ప్రకాశం పంతులు గారి చివరి రోజుల్లో ఆర్థిక భారంతో ఆయన పడిన ఇబ్బందులకు ప్రత్యక్ష సాక్షి ఈ ఐదు రూపాయలు !

చెన్నై లో క్షణం తీరికలేని పనులు ముగించుకుని నివాసానికి చేరుకున్న టంగుటూరి ప్రకాశం గారికి కొద్దిగా అస్వస్థత గా ఉందని తెలిసి ఆయనకు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేస్తున్న తుర్లపాటి కుటుంబరావు గారు వారి నివాసానికి చేరుకున్నారు !

లోపలి నుంచి బయటకు వచ్చిన టంగుటూరి కుమారుడు తుర్లపాటి కుటుంబరావు గారి దగ్గరకు వచ్చి గద్గద స్వరంతో " నాన్న గారికి మందులు తీసుకురావాలి..ఓ ఐదు రూపాయలు సర్దుతారా.." అనంటంతో షాక్ తో తుర్లపాటి కుటుంబరావు గారి నోటెంబట క్షణ కాలం మాట రాలేదు !

వెంటనే తేరుకుని ఉబికి వస్తున్న కన్నీటిని అతి ప్రయత్నం మీద ఆపుకుంటూ జేబులోనుంచి ఐదు రూపాయిలు తీసి ఆయన చేతిలో పెట్టాడు !

ఈ చేదు నిజాల్ని తుర్లపాటి కుటుంబరావు గారు స్వయంగా తన పుస్తకంలో కళ్ళకు కట్టినట్టు వివరించారు !!

దేశం కోసం తన ఆస్తినంతా ధారపోసి చివరి రోజుల్లో కటిక దారిద్రాన్ని అనుభవించిన టంగుటూరి లాంటి మహోన్నత వ్యక్తులను నేటి భారతంలో ఆశించగలమా ?

ముఖ్యమంత్రి పదవి అంటే తర తరాలకు సరిపడా అస్తులను దోచుకుని తమ వారసులకు పంచి పెట్టే ఒక అద్భుత దీపంగా భావించే ప్రస్తుత రోజుల్లో దేశం కోసం సొంత అస్తులను అమ్ముకుని రూపాయికి లేని అటువంటి ముఖ్యమంత్రిని చూడగలమా ?

చూడగలమా ?

అంటే చూడలేమనే సమాధానం వస్తుంది !

ఆ తరం వేరు

నేటి తరం వేరు !

ఆనాటి రాజకీయాలు వేరు

ఈనాటి అరాచకీయాలు వేరు !

డియర్ రాజకీయ నాయకులూ / పాలకులూ మీ మీ ఓటు బ్యాంకు రాజకీయాలు ఎలా ఉన్నా సంవత్సరంలో ఒకసారైనా ఇటువంటి మహోనీయుడి పేరున మంచి కార్యక్రమాలు చేపట్టండి !

దేశం కోసం నిస్వార్థంగా సేవ చేయగలిగారు కాబట్టే టంగుటూరి నేటికీ ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడు అయ్యారు !

(మొదటి పేజీ తరువాయిలు)

## అగనంపూడి టోల్‌గేట్ తొలగించండి

అగనంపూడి టోల్ ప్లాజా నడపరాదని ఉత్తర్వులు తీసుకొని వచ్చినందుకు అభినందనీయము తర్వాత బార్ అసోసియేషన్ వారు సుప్రీంకోర్టులో కివీట్ వెయ్యకపోవడంతో టోల్ ప్లాజా గుర్తుందార్లు దొడ్డితోవన సుప్రీంకోర్టుకు వెళ్లి అనకాపల్లి సబ్బవరం టోల్ ప్లాజా నిర్మించే వరకు అగనంపూడి టోల్ ప్లాజా కొనసాగిస్తామని సుప్రీంకోర్టు ద్వారా ఉత్తర్వులు తెచ్చుకోవడం జరిగింది సబ్బవరం టోల్గేట్ ప్రారంభం అయినా అగనంపూడి టోల్ ప్లాజా కొనసాగించడం ప్రజల్ని ఇబ్బంది కలగజేయడం బాగులేదని కావున జాతీయ రహదారుల స్టాండింగ్ కమిటీ చైర్మన్గా నేను అగనంపూడి టోల్ ప్లాజా తొలగించడానికి కృషి చేస్తానని అన్నారు.

జాతీయ ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ ఏడిసి చైర్మన్ బద్ది సత్యనారాయణ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి పూర్ణానంద శర్మ విశాఖ నగర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకులు తోకాడ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పదో తరగతి ఫలితాల విడుదల.. బాలికలదే పైచేయి!

పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని మంత్రి బొత్స తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలకు ఈ నెల 17లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కు ఈ నెల 13 వరకు గడువు ఉంటుందని తెలిపారు. ఫలితాలను అధికారిక వెబ్ సైట్ www.results.bse.ap.gov.in లో చెక్ చేసుకోవచ్చు.

## సాముగరిడి వేడుకలలో శ్రీ భరత్

ఒమ్మివాని పాలెం తో పాటు చుట్టుపక్కల నుంచి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాము అన్నారు. అనంతరం 9 గ్రామాలకు చెందిన గరిడీ, ఎద్దు లతో ర్యాలీ గా వెళ్లి గ్రామ అమ్మవారు పోలమామ తల్లి గుడి, బీచ్ రోడ్ లో శివాలయం దర్శించుకుని తిరిగి ఒమ్మివాని పాలెం చేరుకున్నారు అనంతరం ఘనంగా అన్నదానం నిర్వహించారు.

# 2వ జోన్ అభివృద్ధి పనులపై మేయర్ ఆరా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జోన్-2లో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి సమీక్షించారు. శనివారం ఆమె రెండవ జోన్, పెదగదిలిలో తమ క్యాంపు కార్యాలయంలో జివిఎంసి ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, ఉప కార్యనిర్వాహక ఇంజనీరు వంశీకృష్ణ, సహాయక ఇంజనీర్ అప్పాజీతో 9వ వార్డు నుంచి 13వ వార్డు వరకు కృష్ణాపురం, రామకృష్ణాపురం, పైనాపిల్ కాలనీ, ఎస్ఎస్ఆర్ నగర్, ఆరిలోవలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి వార్డులు వారిగా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పెదగదిలి సాయిబాబా గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపడుతున్న బీటీ రోడ్లు, సాధారణ జివిఎంసి నిధులతో చేపడుతున్న రోడ్లు, కాలువలు, గెడ్డలు ఆధునీకరణ, అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్లు, అపోలో హాస్పిటల్ వెనక ఉన్న స్మశాన వాటికి అభివృద్ధి పనులు, పార్కుల ఆధునికరణ, సిఎస్ఆర్ నిధులతో ముడసర్లోవ నర్సరీ పక్కన కళ్యాణ మండపం నిర్మాణం, ముస్లిం సోదరులకు సామాజిక భవనం నిర్మాణం, కొండవాలు ప్రాంతంలో నివాసితులకు రక్షణ గోడ నిర్మాణం, వాటిపై వివరాలు వారీగా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఏ ఏ ప్రాంతాలలో అభివృద్ధి పనులు ఎంత వరకు పూర్తయ్యాయి..., ఇంకా పనులు ఏ దశలో ఉన్నాయి..., అని నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వార్డులో కేటాయించిన నిధులు యొక్క పనులను రెండు నెలలలో యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, ఉప కార్య నిర్వాహక ఇంజినీర్ వంశీ, సహాయక ఇంజినీర్ అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రౌండ్‌టేబుల్ సేటవలను చంద్రబాబుకు వివరించిన బృందం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమలాపురంలో తెలుగుదేశం పార్టీ మాజీ C.M. నారా. చంద్రబాబు నాయుడుని , విశాఖపట్నం వాల్తేరు రాయల్ రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ మక్బుద్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు కొల్లి వంశి, కళ్యాణ్ పొట్లూరి చంద్రబాబు నాయుడుని కలిసి, విశాఖపట్నం ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి( గోషా ఆసుపత్రిలో) పేషంట్ల అటెండర్ల్కు, ప్రతిరోజు 10 రూపాయలకే భోజనాలను, శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో అందిస్తున్నామని రౌండ్ రౌండ్ టేబుల్ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, మంచి సేవా దృక్పథంతో, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సంస్థ సభ్యుల్ని ఎంతగానో అభినందించారు. యువత ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాల్ని చేపట్టాలని, రౌండ్ టేబుల్ సంస్థ వారు ఆదర్శంగా నిలబడి, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంగా, చంద్రబాబునాయుడు గారు వారిని మెచ్చుకోవడం జరిగింది.

# తుఫానుపై అప్రమత్తంగా వుండాలి

**విజయనగరం:** బంగాళాఖాతంలో తుఫాను ఏర్పడే అవకాశం వున్నందున జిల్లాలో ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు సంభవించకుండా అన్ని శాఖల అధికారులు వచ్చే నాలుగు రోజులపాటు అప్రమత్తంగా వుంటూ తగు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర పాఠశాల విద్యా కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ ఆదేశించారు. తుఫానుల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా వుండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి తుఫానులపై సమీక్ష నిర్వహించి ప్రత్యేక అధికారులంతా ఆయా జిల్లాల యంత్రాంగాలను అప్రమత్తం చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు జిల్లా ప్రత్యేక అధికారి శనివారం జిల్లాకు చేరుకున్న ఆయన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్‌లతో కలసి జిల్లా అధికారులతో తుఫాను సహాయక చర్యలపై సమీక్షించారు.

జిల్లాలో ప్రస్తుతం ఎలాంటి పంటనష్టాలు నమోదు కానప్పటికీ రానున్న రోజుల్లో భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినకుండా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. వరి, మొక్కజొన్న తదితర పంటలు ఏ దశలో వున్నదీ వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తడిచిన ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నందున రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తుఫానుల కారణంగా మత్స్యకారులు ఎవరూ సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాల్సి ఆదేశించారు. ముఖ్యంగా సముద్రం ఒడ్డున వున్న వలలు, పడవలు తుఫాను సందర్భంగా కొట్టుకుపోకుండా వాటిని భద్రపరిచేలా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. రోడ్లకు ఏమైనా నష్టాలు వాటిల్లిందీ లేనిదీ ప్రత్యేక అధికారి ఆరా తీశారు.

**విద్యార్థులూ ప్రాణాలు తీసుకోవద్దు :**


పరీక్షల్లో తప్పినంత మాత్రాన ఏమీ కాదని, ఇంకా ఎంతో జీవితం వుందని తమ విలువైన ప్రాణాలు తీసుకోవద్దని పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్ విద్యార్థులకు హితవు పలికారు. పరీక్షలకు మళ్లీ వెళ్లి ఉత్తీర్ణులయ్యే అవకాశం వుంటుందని అందువల్ల విద్యార్థులు ప్రాణాలు తీసుకోవడం వంటి ఘటనలకు పాల్పడి తమ కుటుంబ సభ్యులకు దుఃఖాన్ని మిగల్చవద్దని కోరారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరీక్ష తప్పినంత మాత్రాన వారిని ఒత్తిడికి గురిచేయకుండా వారిని ఓదార్చి మళ్లీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా వారిని ఒప్పించాలన్నారు. కేవలం ఒక్క పరీక్షతోనే జీవితం ముగిసిపోదనే విషయాన్ని తమ పిల్లలకు తెలియజేసి వారిని మానసికంగా సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో విద్యాశాఖ కార్యక్రమాలపై అధికారులతో సమీక్ష సందర్భంగా పాఠశాల విద్యా కమిషనర్ మాట్లాడుతూ పరీక్షల్లో తప్పిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించి వారు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది కంటే రాష్ట్రంలోనూ జిల్లాలోనూ పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరిగిందన్నారు.

ఈ ఏడాది మండల స్థాయిలోనే స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి విద్యాకానుక కిట్లను పంపిణీకి ఏర్పాట్లు చేస్తామన్నారు.

పంచాంగం

ఆదివారం 07-05-2022
శోభాకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయనం వసంత రుతువు
వైశాఖ మాసం

తిథి : బ. విదియ రా. 08.47
నక్షత్రం : అనూరాధ రా. 09.13 వ.
వర్జ్యం : రా. 02.40 ల 04.13 వ.












## అల్లూరి జిల్లా ఆదివాసీ. ఉపాధ్యక్షుడుగా కిల్లో, రామకృష్ణ



అరకులోయ, (విశాఖ సమాచారమ్): శనివారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఆదివాసి చైర్ పర్సన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు అరకు వేలి నియోజకవర్గ ఇన్చార్జి లిశ్రీమతి పాచిపెంట శాంతకుమారిఆదేశాల మేరకు అరకు వేలి మండలము కోనపురం పంచాయతీ. కోనాపురం గ్రామానికి చెందిన. శ్రీ కిల్లో రామకృష్ణ,తండ్రి రాజుకు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ కాంగ్రెస్ జిల్లాఉపాధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి కృషి చేయాలని. రాష్ట్ర నాయకులకు.జిల్లా నాయకులకు మరియు మండల నాయకులకు కార్యకర్తలకు కలుపుకొని కలిసిమెలిసిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం. పూర్వ వైభవానికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ. అరకు వేలి నియోజకవర్గ ఇన్చార్జి పాచి పెంట శాంతకుమారి సలహా సూచనలు . తెలియజేశారు ఈ సందర్భంగా అరకు వేలి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇన్చార్జి జంపరంగి వెంకటబాబు తెలియజేశారు.

## జనసేన పార్టీచే మజ్జిగ పంపిణీ



పరవాడ,(విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలో జనసేన పార్టీ నాయకుడు పైలా.శ్రీను(గబ్బర్) మరియు జనసైనుకుల ఆర్థిక సహాయంతో శనివారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ జనసేన పార్టీ కమిటీ అధ్యక్షుడు చుక్క నాగు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగు మాట్లాడుతూ గ్రామ ప్రజల నుండి మద్దతు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం గ్రామ ప్రజలకి, చుట్టుప్రక్కల ఉన్న ఫార్మా కంపెనీ కార్మికులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం జూన్ నెల వరకు కొనసాగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## దివాకర్‌కు నేతల నివాళి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ మర్రిపాలెంలో శనివారం జరిగిన నివాళులర్పణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ సభ్యుడు పక్కి దివాకరావు మృతి చెందగా, బీసీ కార్పొరేషన్ విద్యాశాఖ డైరెక్టర్ సదాశివుని కృష్ణ, ఆంధ్రప్రదేశ్ విద్యా సంఘం అధ్యక్షురాలు పి.లక్ష్మి వైఎస్ఆర్‌సీపీ విశాఖపట్నం పార్లమెంట్ నియోజకవర్గ మహిళా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు శిక్షణా తరగతులు



నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ కె శైలజ పత్రికా విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీతారామరాజు మండల విద్యాశాఖ అధికారి డివిడి ప్రసాద్ ప్రత్యేక తరగతులను విద్యార్థులను పర్యవేక్షించారు. అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ శైలజను వీరు అభినందించారు విద్యార్థుల్లో లోపాలను గుర్తించి తగిన శిక్షణ ఇవ్వాలని కళాశాల సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రతి విద్యార్థి శిక్షణ తరగతులను అనుకూలంగా మలుచుకుని ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు సమయపాలన, పట్టుదల, సమయ స్ఫూర్తి, క్రమశిక్షణ ఎంతో అవసరమని ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇంటర్మీడియట్ విద్య ముఖ్యమని వీరన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్ భీమసేన, హిస్టరీ లెక్చరర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పాడ మత్స్యకారులపై నేతల ప్రేమ

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): ఎన్నికల దగ్గర పడుతున్నాయి అనే సందర్భంలో నాయకులలో ఉన్న మంచితనం అంతా ఒక్కసారిగా బయటకు వస్తుంది. అది ఓట్ల బలమో తెలియదు లేకపోతే నిజంగా వారికి ప్రజల మీద ఉన్న ప్రేమ తెలియదు కానీ, ఎన్నికలు ఒకటి,రెండు సంవత్సరాలులో ఉన్నాయి అనగానే ఏ మండలం ఎన్ని ఓట్లు, అక్కడ ఎవరి బలం ఎక్కువ, అప్పటివరకు అనేక సమస్యలు ఉన్న కనిపించని నాయకులకు కూడా ఒక్కసారిగా చిన్న సమస్యకు కూడా ఆ యొక్క ప్రదేశాల్లో ప్రత్యక్షమైపోయి మరీ మద్దతు తెలుపుతూ మీకెందుకు మేమున్నాం మా ప్రభుత్వం వస్తే ఈ సమస్యలేమి ఉండవంటూ తెగ హామీలు ఇచ్చేస్తూ ఉంటారు. ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం లోని యు కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో కూడా మత్స్యకారులకు మద్దతు తెలుపుతున్న నాయకులు చూస్తుంటే అలాగే అనిపిస్తూ ఉంది. నిజంగా వారు సమస్యల పట్ల వారికి చిత్తశుద్ధి ఉంటే అభినందించవలసిన వలసిందే. కానీ ఇలా ఎన్నికలు దగ్గర పడుతున్న సందర్భాల్లో కాకుండా అన్నివేళలా వారి సమస్యల పట్ల అవగాహనను,అప్రమత్తను కలిగి ఉండి ప్రభుత్వంలో ఉన్నా లేకపోయినా వారికి చేయగలిగిన సహాయం చేస్తే అంతకుమించిన ఆనందం మరొకటి ఉండదనే చెప్పాలి. ప్రస్తుత పరిస్థితులు చూస్తూ ఉంటే ఈ నెలలోని మత్స్యకారులు సదస్సులు ఉన్న సందర్భంగా ఒక నాయకుల తర్వాత మరొకరు వెళ్లి మరీ మత్స్యకారులను కలిసి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నంత పని చేస్తూనే ఉన్నారు. నిజంగా వారి సమస్యలను పరిష్కరిస్తే వారికి ఉప్పాడ మత్స్యకారులు మీద ఉన్న ప్రేమకు నిదర్శనమే అని చెప్పవచ్చు. ప్రజలు ఎప్పుడు నాయకులను నమ్ముతూనే ఉంటారు. ఎందుకంటే వారి సమస్యలు కున్నయినా తీరతాయని... ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో ఉప్పాడ మత్స్యకారులకు వారికి అందవలసిన ప్రజా సంక్షేమ పథకాలను వారికి అందుతున్నాయని ఎవరికైనా అందకపోవునట్టయితే చాలా సందర్భాల్లో నియోజవర్గం ఎమ్మెల్యే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా పరిష్కరిస్తామంటూ చెబుతూనే ఉన్నారు. ఏమో ఏమిటో తెలియదు గానీ ఈ మధ్యకాలంలో మాత్రం వివిధ పార్టీ నాయకులందరూ ఉప్పాడ నియోజకవర్గం మత్స్యకారుల పై చూపించిన ప్రేమ అధికారంలో ఉన్న లేకపోయినా, అధికారంలోకి వచ్చినా రాకపోయినా వారి సమస్యలకు స్పందిస్తూ వారికి సహకరించాలని మనసు పూర్తిగా కోరుకుందాం. ఎవరైనా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే నాయకుడు కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. అలాంటి నాయకులకు ప్రజల యొక్క అండదండలు ఎప్పుడూ ఉంటాయి. మనం నిత్యం ఎన్ని ఎన్నికల్లో చూస్తూ ఉంటాము. ఏదేమైనా ఉప్పాడ మత్స్యకారుల యొక్క సమస్యలు పరిష్కారమయి వారి అభివృద్ధి, సంక్షేమం పిఠాపురం నియోజకవర్గనికి మరింత శోభనిస్తాయి.

## దళిత సాహిత్య స్ఫూర్తి బోయ జంగయ్య వర్ధంతి (మే 7)



బోయ జంగయ్య ప్రముఖ రచయిత. నాటికలు, కవిత్వం, కథ, నవలలు మొదలైన ప్రక్రియల్లో ఆయన రచనలు చేశారు . దళిత సాహిత్య స్ఫూర్తి ప్రధాతగా నిలిచారు.

జంగయ్య నల్గొండ జిల్లా, రామన్న పేట తాలూకాలోని పంతంగి గ్రామంలో ఎల్లమ్మ, మల్లయ్య దంపతులకు 1942 అక్టోబరు 1 న జన్మించారు. బి.ఏ, డి.లిట్ చదివారు. వృత్తి రీత్యా ప్రభుత్వ ఖజానాలు, లెక్కల శాఖలో చాలాకాలం పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆయన చదువుకున్న చదువు చేసిన ఉద్యోగం సాహిత్యంతో ఏమాత్రం సంబంధం లేకున్నా హృదయంలో సాహిత్యానుబంధం ఏర్పడింది.

బోయ జంగయ్య యాభై సంవత్సరాలుగా నిరంతరం సాహిత్య కృషి చేశాడు. ఆయన ఎన్ని ప్రక్రియల్లో రచనలు చేసినా అతని ప్రతిభ కథలు వ్రాయటంలో నవలలు రచించటంలో ఎక్కువగా ప్రకాశించిందని చెప్పాలి. ఆయన వ్రాసిన కథలు మానవతా వాదాన్ని చిత్రిస్తున్నాయి. దళిత వాదాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఆయన రచించిన నవలల్లోనూ దళితవాద దృక్కోణం చోటు చేసుకున్నది. దళితవాదంలో కవిత్వం వచ్చినంత బలంగా వచన రచనలు రాలేదని చెప్పాలె. కాని తెలంగాణ నుంచి మాత్రం దళిత వాదాన్ని చిత్రిస్తూ కథలు, నవలలు వంటి వచన ప్రక్రియల్లో రచనలు చాలా వచ్చాయి. అటువంటి వచన ప్రక్రియల్లో రచనలు చేసిన ప్రముఖ రచయిత, సీనియర్ రచయిత బోయ జంగయ్యనే. పద్యం, కవిత్వం వ్రాయటం సులభం కాని వచనం వ్రాయటం కఠినం. అందులో చక్కని సమగ్రమైన అర్థవంతమైన విషయావగాహన కలిగించే వచనం వ్రాయటం అంతగా సులభమైన పనికాదు. కాని బోయ జంగయ్య కథల్లోగాని నవలల్లోగాని వచన రచన సమగ్రంగా వుంటుంది. చక్కని శైలిలో ఆయన వచన రచన చేశాడు.

డా బోయ జంగయ్య బాలల కోసం అనేక పుస్తకాలు ప్రచురించారు. పిల్లల కోసం కథలు, గేయాలు, కవితలు, నాటికలు రాశారు. 2006లో వీరు ప్రచురించిన 'మనవడు చెప్పిన కథలు' మంచి గుర్తింపు పొందింది. 1999లో 'గుజ్జనగూళ్ళు' అదే సంవత్సరం పిల్లల కోసం 'ఆటలు-పాటలు' పుస్తకాలు ప్రచురితమయ్యాయి. 2002లో 'మాటల ఆటలు', 2003లో 'చిలకల పలుకులు', 2004లో 'మన నేతలు', అదే సంవత్సరం 'టీవీ ముచ్చట్లు', 2005లో 'మనం మారాలి' పుస్తకాలు ప్రత్యేకంగా పిల్లల కోసం రాసినవే. ఈ పుస్తకాలన్నీ డా బోయజంగయ్యను బాల సాహితీశిల్పిగా నిలబెట్టాయి. జోగయ్యగారిని సాహితీప్రియులు, సన్నిహితులు ముద్దుగా 'బోజ' అని పిలుచుకుంటారు.

నిజానికి 'బోజ' పెద్దల కోసం సాంఘిక కథలు రాయడంలో దిట్ట. లోకం, గొర్రెలు, ఎచ్చరిక, దున్న రంగులు, చీమలు, తెలంగాణ వెతలు, బోజ కథలు, బొమ్మలు, ఉప్పు నీరు, ఇప్పపూలు, ఆమె, అడవిపూలు, దాడి కథా సంపుటాలు... దేశం కోసం, కొత్త బాటలు, ఆలోచించండి నాటికలు రాశారు. నడుస్తున్న చరిత్ర, వెలుతురు, బోజ కవితలు అనే కవితా సంపుటాలు ప్రచురించారు. జాతర, జగడం, ఆలోచించండి నవలల రాశారు.

డా బోయ జంగయ్య బాలల కోసం ప్రతి సంవత్సరం కనీసం ఒక్క పుస్తకమైనా ప్రచురించాలన్న లక్ష్యంతో ఉన్నారు. వీరి సాహితీ సేవలను గుర్తించి అనే క సంస్థలు సన్మానాలు, పురస్కారాలు అందజేశాయి. తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు వారు 2003లో వీరికి గౌరవ డాక్టరేటు ఇచ్చి గౌరవించారు.

డా బోజ రాసిన 'జాతర' నవల మైసూరు విశ్వవిద్యాలయం 1995లో బి.ఏ. ఎడ్, ఉపవాచకంగా ఎన్నుకుంది. అలాగే 'గొర్రెలు' పుస్తకం ఉస్మానియా విశ్వ విద్యాలయం ఎం.ఎ తెలుగు కు ఉపవాచకంగా తీసుకుంది. ఇదే పుస్తకం ఆంధ్రా విశ్వ విద్యాలయం కూడా ఉపవాచకంగా తీసుకోవడం విశేషం. 'డా అంబేడ్కర్' వచన కవిత 8వ తరగతి వాచకానికి పాఠ్యాంశంగా తీసుకున్నారు.

బాలల కోసం డా బోజ రాసిన కథలు, కవితలు, గేయాలు, నాటికలు, వ్యాసాలు మరికొన్ని పుస్తకరూపంలో తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

1963లో "కష్టసుఖాలు" నాటికను తన తొలి పుస్తకంగా ప్రచురించిన వీరి కలం నుండి అనేక రచనలు వెలువడ్డాయి. వీరి తొలికథ" జీవితమలుపులు" ఆ తర్వాత విస్తృతంగానే రాసినా, విశిష్టమైన కథల్ని రాశారు. 'లోకం, గొర్రెలు (1981), ఎచ్చరిక (1984), దున్న(1989), రంగులు (1984), చీమలు (1996) తెలంగాణ వెతలు (1998), బోజ కథలు ( 2000), బొమ్మలు (2002), ఉప్పనీరు (2002), ఇప్పపూలు (2003), ఆమె ( 2004) మొదలైన కథా సంపుటాలుగా ప్రచురించారు. మనుషుల్లోని క్రూరత్వాన్ని ప్రతీకాత్మకంగా చెప్పడానికి జంతువుల కంటే వికృతంగా ప్రవర్తించే దోపిడీదారుల గురించి గొర్రెలు కథలు రాశారు. అంబేడ్కర్, జగజ్జీవన్, గుర్రం జాషువ, కె.ఆర్.నారాయణన్ ల జీవిత చరిత్రల్ని రాశారు. వీటితో పాటు బాలల కోసం ప్రత్యేకించి "బడిలో చెప్పనిపాఠాలు", గుజ్జనగూళ్ళు, ఆటలు 'పాటలు, చిలకల పలుకులు మొదలైనవి రాశారు. జాతర (1989) నవలిక వీరు మే 7, 2016 న మరణించారు.

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

## మన్య విప్లవ మహావీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి

భారత స్వాతంత్ర్య పోరాటంలో చిరస్మరణీయుడు అల్లూరి సీతారామరాజు. ఆయన అసలు పేరు శ్రీరామరాజు. వారి తండ్రి వెంకటపతి రాజు, తల్లి సూర్యనారాయణమ్మ. వారి స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లు. 4-7- 1897వ తేదీన విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో పాండ్రంగి లో జన్మించారు. బ్రిటిష్ నిరంకుశ పాలనలో గిరిజనులు అనుభవిస్తున్న దయనీయ పరిస్థితిని తొలగించి, గిరిజనుల జీవితాలలో వికాస అభ్యుదయాలు కలిగించడానికి రామరాజు మన్యవిప్లవం సాగించారు. సీతారామరాజుకు మొదట ఆశ్రయం కల్పించింది కృష్ణదేవపేటలోని చిటికెల భాస్కరుడు. అక్కడే ఆయన శ్రీరామ విజయనగరం అనే తన తొలి స్థావరాన్ని ఏర్పరచుకొన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును అక్కడి నుండి తరలించి పైడిపుట్టలో యాభై ఎకరాల భూమిని, ఎడ్లను ఇచ్చింది. అక్కడ వ్యవసాయం చేస్తూనే తిరుగుబాటు చేయడానికి సరైన సమయం కోసం, బలమైన సందర్భం కోసం రామరాజు ఎదురుచుసాడు. ఆయన హృదయంలో అగ్నిజ్వాలలు, అయన మనస్సులో బడగాగ్నులు, రగులుతోన్న మన్యం.. విప్లవానికి ఎదురుచూసింది. చివరికి 20.08.1922 న పైడిపుట్టలోని భూమిని, ఎడ్లను వదిలిపెట్టి,రామరాజు విప్లవం వైపు సాగిపోయాడు.

మే నెల 7 తేదీ భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో చిరస్మరణీయమైన రోజు. ఒక గొప్ప దేశభక్తుడు దేశ స్వాతంత్రం కోసం జీవితాన్ని ధారపోసిన రోజు. దుర్మార్గ బ్రిటిష్ పాలనను ఎదిరించి పోరాడిన ఒక వీర యువకుడ్ని బ్రిటిష్ పాశవిక శక్తి పొట్టన పెట్టుకున్న రోజు. అమాయకులైన గిరిజనుల కోసం, వారి కనీస హక్కుల కోసం, వారు స్వేచ్ఛ కోసం పోరాడి, బ్రిటిష్ తుపాకులకు ఎదురొడ్డి నిలచిన అల్లూరి సీతారామరాజును కాల్చి చంపిన రోజుది. సరిగ్గా 99 ఏళ్ల క్రిందట, రాజేంద్రపాలెం (కొయ్యూరు) వద్ద చింత చెట్టుకు కట్టివేసి ఆ వీర యువకుడ్ని కాల్చివేశాడు మేజర్ గుడాల్. కేవలం 27 ఏళ్ల వయసులోనే దేశం కోసం దేశ స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం జీవితాన్ని గర్వంగా అర్పించిన మహావీరుడే అల్లూరి సీతారామరాజు. ఆ వీరుడ్ని, మహాత్యాగాన్ని బలిదానాన్ని స్మరించడం మనందరి కర్తవ్యం మనందరి బాధ్యత.

శ్రీ అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యవిప్లవం చాలా గొప్పది. ఈ విప్లవం భారత స్వాతంత్ర పోరాటంలో మన్యవిప్లవ పాత్ర చాలా ప్రత్యేకమైనది. ఇది సాయుధ పోరాటమే అయినా, గిరిజన వీరుల సౌజన్యం ఈ పోరాటంలో అడుగడుగునా కనిపించింది. ఈ పోరాటం కేవలం దుర్మార్గ విదేశ శక్తులపైనే సాగింది. ఏ పరిస్థితిలో కూడా సోదర భారతీయుల పైన తుపాకీ ఎక్కుపెట్టని పోరాటం... మన్య పోరాటం. శ్రీ అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో నడిచిన మన్యవిప్లవం దాదాపుగా రెండున్నర సంవత్సరాల పాటు సాగిన పోరాటం ఇది. భారత స్వాతంత్ర పోరాటంలో సుదీర్ఘకాలం సాగిన సాయుధ పోరాటం మన్యవిప్లవం అనడంలో ఎటువంటి సందేహం లేదు. 1922 జనవరి నుండి 1924 ఆగస్టు దాకా సాగిన పోరాటం ఇది. దీనికే మరొక పేరు మంప పితూరీ. ఈ పోరాటం లండన్ లోని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కూడా గజగజలాడించింది. దాదాపుగా ఐదువందల మంది (500) గిరిజన వీరులు ఈ మన్య పోరాటంలో పాల్గొన్నారు. వీరందరిని గొప్ప యోధులుగా తీర్చిదిద్దడంలో సీతారామరాజు చూపిన శ్రద్ధ చాలా గొప్పది. మన్య విప్లవం 22-8-1922న చింతపల్లి పోలీస్ స్టేషన్ పై దాడి చేయడంతో ఆరంభమైంది. పోలీస్ స్టేషన్ ఆక్రమించి తుపాకులు, తూటాలు తీసుకున్నాడు రామరాజు. 23-8-1922 న కృష్ణదేవపేట పోలీస్ స్టేషన్, ఆ మరుసటి రోజు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లను ఆక్రమించి, తుపాకులు, మందు గుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నాడు రామరాజు. మన్య పోరాటంలో మరొక గొప్ప సంఘటన.. కర్కశులైన బ్రిటిష్ మిలటరీ అధికారులు స్కాట్ కవర్డ్ , హైటర్ లను అంతం చేయడం. బ్రిటిష్ సామ్రాజ్యంలోని అనేక దేశాలలో స్వాతంత్ర్య ఉద్యమాలను అణిచివేయడంలో పేరుందిన స్కాట్ కవర్డ్, హైటర్ లు మన్య విప్లవం అణచడానికి విశాఖ జిల్లా వచ్చినప్పుడు 24-9-1922 న రామరాజు నాయకత్వంలో మన్య వీరులు వారిని అంతం చేశారు. ఇది బ్రిటిష్ ప్రభుత్వానికి పెద్ద దెబ్బ.15-10-1922 న అడ్డతీగల పోలీస్ స్టేషన్ 19-10- 1922న చోడవరం పోలీస్ స్టేషన్లను ముందుగానే మొట్టడిస్తానని మిరపకాయ టపా పంపి, వశపరుచుకున్నాడు రామరాజు. అయినా బ్రిటిష్ ప్రభుత్వం రామరాజును ఏమీ చేయలేకపోయింది.6-11-1922న పెద్దగడ్డపాలెం లో బ్రిటీష్ అధికారి జాన్ తో జరిగిన పోరాటంలో నలుగురు విప్లవ వీరులు మరణించారు 7-11-1922న స్వీనీ, కీనీ అనే బ్రిటిష్ మిలటరీ అధికారులతో విప్లవ వీరులకు సాగిన పోరాటంలో ఎనిమిది మంది విప్లవ వీరులు మరణించారు.ఈ లోగా ప్రధాన విప్లవ వీరుడైన గాం మల్లుదొర నడింపాలంలో బ్రిటిష్ అధికారులకు దొరికిపోయాడు. ఇది విప్లవానికి పెద్ద దెబ్బ.విప్లవాన్ని అణచడానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎంతో దుర్మార్గం చేసింది గ్రామాల్ని తగలబెట్టింది. గిరిజన పురుషుల్ని, బిడ్డల్ని చిత్రహింసలుకు గురిచేసింది. గిరిజన స్త్రీలను ఎన్నో రకాలుగా అవమానించింది. ఒక్క మాటలో చెప్పాలంటే... ప్రజా జీవితాన్ని నరకం చేసింది. తనకోసం మన్య ప్రజలు పడుతున్న వేదన చూసిన రామరాజు ఎంతో బాధపడ్డాడు. బ్రిటిష్ అధికారులు చేతుల్లో మన్య ప్రజలు అనుభవిస్తున్న చిత్రహింసలకు రాజు హృదయం కరిగిపోయింది. చివరకు తనంతట తానుగానే బ్రిటిష్ ప్రభుత్వానికి లొంగిపోవాలని నిశ్చయించుకొని, మంప గ్రామంలో మహా పర్వతం మీద వేదనాభరిత హృదయంతో రాత్రి తెల్లవార్లు గడిపాడు. తెల్లవారుఝామునే పర్వతాలు దిగివచ్చి మడుగులో స్నానం చేయబోతున్న రామరాజు గురించిన సమాచారాన్ని పోలీస్ అధికారులకు చేరావేశాడు ఒక ద్రోహి. అంతే నిరాయుధుడైన సీతారామరాజును పట్టి బంధించారు ఇన్ స్పెక్టర్ ఆళ్వారు నాయుడు, జమేదార్ కుంజమేనన్. పరిస్థితి చేజారిపాయింది. నరాలు చిట్లిపోయేంత ఉత్కంఠ, గుండె బద్దలై పోయేంత ఒత్తిడి. నిరాయుధుడైన సీతారామరాజు చేతులు విరిచి, చింత చెట్టుకు కట్టి కిరాతకంగా కాల్చివేశాడు మేజర్ గుడాల్. 1924వ సంవత్సరం మే 7 వ తేదీ, భారతదేశ చరిత్రలో అత్యంత విషాదకరమైన రోజు. జాతి కోసం, నేల కోసం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ఒక మహావీరుడు తన జీవితాన్ని బలిదానం చేసిన గొప్ప క్షణం అది.రామరాజు మృతదేహాన్ని నులకమంచానికి కట్టి, కృష్ణదేవపేట చేర్చి, ఫోటో తీసి, పంచనామా చేసి, తెల్లవారుతుండగానే దహనం చేసింది బ్రిటిష్ ప్రభుత్వం. తాండవ నది ఒడ్డున అల్లూరి సీతారామరాజు భౌతిక దేహం అగ్నికి ఆహుతైపాయింది. జన్మభూమి స్వేచ్ఛ కోసం ప్రాణాలు అర్పించిన అల్లూరి సీతారామరాజు జయ గీతం కొండల్లో, కోనల్లో, అరణ్యాల్లో, గిరిజన జీవితాలలో, జన జ్ఞాపకాలలో నేటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంది.

మన్య విప్లవ మహావీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పాటు మన్య విప్లవంలో పాల్గొని బ్రిటీ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి జీవితాలను దేశం కోసం అర్పించిన గిరిజన వీరులు ఎందరో, జైల్లో చిత్రహింసలు అనుభవించిన దేశభక్తులు మరెందరో, వారందరి జీవిత చరిత్రలు ఎక్కడ ఎవరూ వ్రాయలేదు, సరికదా వారి వివరాలు దొరకడం కూడా దాదాపుగా అసాధ్యంగా మారిపోయింది. ఆ మయానీయుల్లో కొందరు పేర్లు మాత్రమే ఈనాడు మనకు లభిస్తున్నాయి. పెదవలస గ్రామవాసి కంకిపాటి ఎండు పడాల్ , లక్కవరపుకోటకు చెందిన కంకిపాటి కొత్త పడాల్ , పెదవలస నివాసి కంకిపాటి ఎండుపడాల్, లక్కవరపు కోటకు చెందిన కంకిపాటి కొత్తపడాల్, పెదవలస నివాసి కంకిపాటి శరభన్న పడాల్, పోతుని మల్లయ్య, సింగన్నపల్లి నివాసి సంకోజిముక్కడు, గనగర్లపలెంకు చెందిన గొప్ప విలుకాడు గోకిరి ఎర్రేసు, చింతలపూడి వాసి బొంకుల మాదిగాడు, కొయ్యూరులో ఉన్న ముట్టాడు బుడ్డయ్య దొర, గనగర్లపలెంకు చెందిన సుంకర కొండయ్య, శరభన్నపాలెం నుండి బోనంగి పోతరాజు, గూడెం చింతపల్లిలో జన్మించిన మొట్టడం వీరయ్య దొర, గూడెం కొత్త వీధి జర్తా గంటయ్య, పూజారిపాకల నివాసి పూజారి బంగారయ్య వంటి వీరులంలెందరో ఈ పోరాటంలో పాల్గొని ప్రాణాలు అర్పించారు. మరికొందరు జైళ్ళల్లో చిత్రహింసలకు గురయ్యారు.

**ఎన్.సీతారామయ్య,**
**ఎం.ఎ,బి.ఎడ్**
**కార్యవర్గ సభ్యులు**
**జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం.**
**ఫోన్ నెం.9440972048**

# తల్లిదండ్రులకి షుగర్ ఉంటే పిల్లలకి వస్తుందా..



మధుమేహం గురించి అవగాహన కల్పించేందుకు చాలా రోజులుగా కృషి చేస్తున్నారు. మధుమేహంతో బాధపడే వ్యక్తుల ప్రాధాన్యతలను సమర్థించడం నుంచి గ్లోబల్ డయాబెటిస్ కాంపాక్ట్ వరకు సమస్యలను కవర్ చేస్తాయి. ఇది డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గించేందుకు, ట్రీట్‌మెంట్, మిగతా వివరాలపై నిర్థారించడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలను ప్రోత్సహిస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది.

**లైఫ్‌స్టైల్ కారణంగా..** భారతదేశంలోని కుటుంబాలు ఒకే విధమైన ఫుడ్, లైఫ్‌స్టైల్ హ్యాబిట్స్‌ని కలిగి ఉండడం వల్ల భారతదేశంలోని ప్రజలకి డయాబెటిస్ వచ్చే వకాశం చాలా ఎక్కువగా ఉందని మాక్స్ హాస్పిటల్ వైశాలిలోని ఎండోక్రినాలజీ అండ్ డయాబెటిస్ కన్సల్టెంట్ డాక్టర్ ఐశ్వర్య కృష్ణమూర్తి చెబుతున్నారు. డాక్టర్ కృష్ణమూర్తి డయాబెటిస్ జన్యురహిత ప్రమాద కారకాలపై కూడా ఓ విషయం చెప్పారు. ఓ వ్యక్తి వారి తల్లిదండ్రుల నుండి టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్‌ని పొందినప్పటికీ.. దీనిని అనేక అకారణాల వల్ల పెంచి పోషిస్తున్నారు. కుటుంబ చరిత్రకు విరుద్ధంగా, ఓ వ్యక్తికి డయాబెటిస్ రావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. జీవనశైలి, అలవాట్లపై, ఓ వ్యక్తి ఊబకాయంగా మారే ధోరణి కారణంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని పెంచుతున్నందున జన్యువుల పాత్ర అమలులోకి వస్తుంది.

**కుటుంబంలో ఉంటే..** తల్లిదండ్రులు ఇద్దరికీ మధుమేహం ఉందని తెలితే టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాద కారకాలు 60 శాతం నుండి 70 శాతం వరకూ ఉంటాయని డాక్టర్ కృష్ణమూర్తి చెబుతున్నారు. అయితే,తండ్రికి మాత్రమే ఉంటే 30 శాతం అవకాశం, తల్లికి మాత్రమే ఉంటే కాస్తా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది.

ఆరోగ్య నివేదికల ప్రకారం, టైప్ 1 డయాబెటిస్ వచ్చే ప్రమాదం కూడా తండ్రి మధుమేహం ద్వారా వస్తుంది. తండ్రికి టైప్ 1 మధుమేహం ఉంటే పిల్లలకి కూడా టైప్ 1 మధుమేహం వచ్చే ప్రమాదం 17లో, టైప్ 1 డయాబెటిస్ ఉన్న తల్లికి 25 ఏళ్ళలోపు బిడ్డ ఉంటే, ఆ ప్రమాదంలో 25లో 1, 25 కంటే తక్కువ ఉంటే ప్రమాదం 100లో ఒకటిగా ఉంటుంది.

టైప్ 2 డయాబెటిస్ ఉన్న కుటుంబానికి, వంశానికి బలమైన సంబంధం ఉంటుందని డాక్టర్ ఛవీ అగర్వాల్ చెప్పారు. ఈయన న్యూఢిల్లోని ఓఖ్లా రోడ్ ఫోర్టిస్ ఎస్కార్ట్‌లో ఎండోక్రినాలజిగా పనిచేస్తున్నారు.

**వీరికే ఎక్కువ రిస్క్..** డయాబెటిస్ రోగికి సంబంధం దగ్గరగా, కుటుంబంలో మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగేకొద్దీ డయాబెటిస్‌కి జన్యు సిద్ధత పెరుగుతుంది. అంటే అదే వ్యక్తి తన తల్లిదండ్రులకు డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

జన్యుపరమైన కారకాలు మధుమేహం వచ్చే అవకాశాలను పెంచుతాయని నిపుణులందరూ చెబుతున్నారు. అయితే ఈ ప్రమాదం అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లు ఉన్నప్పుడు ప్రమాదంని ముందుగానే గుర్తించాలి.

**ఈ జాగ్రత్తలు తప్పనిసరి..** అనారోగ్యకరమైన జీవనశైలి అలవాట్లలో కాలానుగుణమైన ఆహారాలు తీసుకోకపోవడం, ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోవడం, యాదృచ్ఛికంగా నిద్రపోయే విధానాలు, శారీర వ్యాయామం లేకపోవడం వంటివి ఉన్నాయి.

డయాబెటిస్ ఇతర దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. ముఖ్యంగా, గుండె,కిడ్నీసమస్యలని డాక్టర్ అగర్వాల్ చెబుతున్నారు.

డయాబెటిస్ ఉన్న రోగులు సాధారణ వ్యక్తి కంటే 10 సంవత్సరాల ముందే ఈ సమస్యలతో బాధపడతారు. వారు వ్యాధి తీవ్రతను అనేక రూపాల్లో చూస్తారని నిపుణులు చెబుతున్నారు. జన్యుపరంగా ముందస్తుగా ఉన్న పేషెంట్స్‌లలో ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ ఉండొచ్చు. వ్యాధి ఆగమనాన్ని ఆలస్యం చేయండి. లేదా నిరోధించండి.

**చివరిగా..** దీని గురించి అహ్మదాబాద్‌లోని అపోలో హాస్పటల్స్ ఎండోక్రినాలజీ అండ్ డయాబెటిస్ విభాగాధిపతి డాక్టర్ రమేష్ గోయల్ మాట్లాడుతూ మధుమేహం గతంలో 40 సంవత్సరాలు పైబడిన వారిలో కనిపించేది. అయితే, ఈ రోజుల్లో ఊబకాయం, శారీరక శ్రమలేకపోవడం, అధిక కేలరీలు ఆహారం తీసుకోవడం వల్ల 30 ఏళ్ళు, 20 ఏళ్ళ వారిలో కూడా కనిపిస్తుందని చెబుతున్నారు.

మీ కుటుంబ చరిత్రలో డయాబెటిస్ ఉంటే.. మీ ఎత్తుకు, బరువుని ఆదర్శంగా ఉంచుకోవాలి. చురుకైన జీవితాన్ని గడపాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా టైప్ 2 డయాబెటిస్‌ని నివారించడం, ఆలస్యం చేయడంలో మీకు సాయపడుతుందని డాక్టర్ గోయల్ చెబుతున్నారు.

# బరువు తగ్గాలని ఆయిల్ లేని వంటకాలే తింటున్నారా..?



గుండె జబ్బులు ఉన్నవారు, అధిక రక్తపోటుతో బాధపడు తున్న వారు అలాగే అధిక బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నా వారు నూనె లేని వంటకాలు తినేందుకు ప్రయత్నిస్తుంటారు. నూనె వల్ల కొలెస్ట్రాల్ వస్తుందని అది ఆరోగ్యానికి మంచిది కాదని భావిస్తారు. అందుకే నూనె వాడకాన్ని కట్టడి చేస్తారు. అయితే అలా నూనెలు తీసుకోకుండా ఉండటం ఏమాత్రం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు.

కొవ్వు పదార్థాలను తీసుకోకపోవడం వల్ల ప్రజలు అలసిపోయి, అనారోగ్యానికి గురవుతారని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొవ్వులు మన శరీరానికి అవసరం. మెదడు, న్యూరాన్ వ్యవస్థ, నరాలు, ప్రసరణ వ్యవస్థ, అన్నీ కొవ్వు అధారంగానే పని చేస్తాయి. ఆహారం యొక్క ఉత్తమ రూపం సమతుల్య ఆహారం. స్ట్రీట్ ఫుడ్‌లో కనిపించే ట్రాన్స్ ఫ్యాట్ కు మాత్రమే దూరంగా ఉండాలి. ట్రాన్స్ ఫ్యాట్స్ కలిగి ఉన్న కేకులు, కుకీలు వంటి ప్యాక్ చేసిన వస్తువులను తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ప్రతి రోజూ 2-3 టీస్పూన్ల నెయ్యి లేదా ఆవాలు లేదా ఆలివ్ నూనె వంటి మంచి నూనెను తీసుకోవాలని డాక్టర్లు సిఫార్సు చేస్తున్నారు. సరైన నూనెలో వండిన ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తినమని డాక్టర్లు సూచిస్తున్నారు. ఇంట్లో అందరూ తినే ఆహారాన్నే తినాలని, కానీ మితంగా తినాలని చెబుతున్నారు. ఉప్పు, నూనె లేని ఆహారాన్ని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు, కానీ అదే సమయంలో తీవ్ర అలసట, నిస్సత్తువ ఆవరిస్తాయని హెచ్చరిస్తున్నారు. ఒంట్లో ఏమాత్రం శక్తి ఉండదని చిన్న పనులూ చేయలేకపోతారని చెబుతున్నారు. శరీరానికి అత్యంత ముఖ్యమైన పోషకాలలో కొవ్వు ఒకటని వైద్యులు వెల్లడిస్తున్నారు. నూనెల్లో ఒమేగా 3 ఆమ్లాలు ఉంటాయి. వీటిని మన శరీరాలు స్వయంగా ఉత్పత్తి చేయలేవు. కాబట్టి ఆహారం నుండి మాత్రమే పొందాలి. నూనెలు మంచి కొవ్వులను కలిగి ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉన్నాయని నిరూపించబడింది. వంటలో నూనెను ఎక్కువగా ఉపయోగించడం లేదా వేయించిన ఆహారాన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల బరువు పెరగడమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా ఇబ్బంది కలుగుతుంది. నియంత్రిత నిష్పత్తిలో ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోవడం సమతుల్యతను సృష్టిస్తుంది.

ఫ్యాడ్ డైట్‌లు ఎందుకు పాటించకూడదు ఫ్యాడ్ డైట్‌లు శరీరాన్ని చాలా ఒత్తిడికి గురిచేస్తాయి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఆహారం అవాంఛిత ఒత్తిడిని సృష్టిస్తుంది. అందుకే ఇది దీర్ఘకాలంలో అనుసరించబడదు. ఇవి బరువు తగ్గడంలో మీకు సహాయపడతాయి.

ఈ నూనెలు ఆరోగ్యానికి మంచివి కొబ్బరి నూనె కొబ్బరి నూనెలో ఉండే కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి. ఎందుకంటే అవి జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. కొబ్బరి నూనె కూడా కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. మీరు ప్రతిరోజూ 2 టీస్పూన్ల కొబ్బరి నూనెను నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

రైస్ బ్రాన్ ఆయిల్ విటమిన్ ఇ కాంప్లెక్స్ మరియు రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఇతర సూక్ష్మపోషకాలు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి సహాయపడతాయి. అంతేకాకుండా, రైస్ బ్రాన్ ఆయిల్‌లోని ఓరిజానాల్ యాంటీఆక్సిడెంట్ మీ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది. మీరు దీన్ని వంట ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు మరియు ప్రతిరోజూ 3 స్పూన్లు తినవచ్చు.

ఆలివ్ నూనె అదనపు పచ్చి ఆలివ్ నూనె మీ హృదయానికి మంచిది. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ సురక్షితమైనది. ఇది HDL కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. చెడు కొలెస్ట్రాల్ అంటే LDL స్థాయిని తగ్గిస్తుంది. మీరు ప్రతిరోజూ సుమారు 3 స్పూన్ల ఆలివ్ నూనెను సురక్షితంగా తీసుకోవచ్చు. ఆలివ్ నూనెతో వంట చేసేటప్పుడు గుర్తుంచుకోవలసిన ఏకైక విషయం ఏమిటంటే, డీప్ ఫ్రై చేయడానికి ఉపయోగించకూడదు.

నువ్వుల నూనె నువ్వుల నూనెలో గుండెకు మేలు చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. మధుమేహం ఉన్నవారికి కూడా ఇది మంచిది మరియు నువ్వుల నూనెను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దాని యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మీ గుండె, కీళ్ళు, చర్మం, జుట్టు మరియు మరిన్నింటికి ప్రయోజనం చేకూరుస్తాయి. 2-3 చెంచాల నువ్వుల నూనె రోజువారీ వినియోగానికి సురక్షితం.

# చలికాలంలో మీ చర్మం పొడిబారకుండా చిట్కాలు



చలికాలం రాగానే మన చర్మం పొడిబారడం ప్రారంభమవుతుంది. పొడి చర్మం దురద మరియు బిగుతుగా అనిపించవచ్చు, ఇది చివరికి చర్మం ముడతలకు దారితీస్తుంది. ఈ చలికాలంలో మీ చర్మం పొడిబారినట్లు అనిపిస్తుందా? అవును, మీ చర్మానికి అదనపు సంరక్షణ అవసరం.

పొడి చర్మంతో పోరాడటానికి ఇక్కడ కొన్ని మార్గాలు ఉన్నాయి. చలికాలంలో దీన్ని క్రమం తప్పకుండా ప్రయత్నిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

వేడి నీళ్లలో కొద్దిసేపు స్నానం చేయండి ప్రతిరోజూ కేవలం 5-10 నిమిషాలు స్నానం చేయండి. ఎక్కువసేపు స్నానం చేయడం వల్ల చర్మం జిడ్డును తొలగించి, చర్మం డీహైడ్రేట్ అవుతుంది. చాలా వేడి నీటికి బదులుగా వెచ్చని స్నానం చేయండి. ఇది శరీరంలోని సహజ నూనె పోకుండా కాపాడుతుంది.

మాయిశ్చరైజింగ్ సబ్బును ఉపయోగించండి మీరు ఉపయోగించే సబ్బు మొత్తాన్ని తగ్గించండి. అవసరమైతే, మీరు మాయిశ్చరైజర్‌లను కలిగి ఉన్న డోవ్, ఓలే, బేసిస్ వంటి ఉత్పత్తులను ఉపయోగించవచ్చు లేదా సెటాఫిల్, అక్వానిల్, ఆయిలాటం-ఎడి మొదలైన సబ్బు రహిత క్లెన్సర్‌లను ఉపయోగించడాన్ని పరిగణించండి.

రసాయన ఉత్పత్తులను నివారించండి డియోడరెంట్ సబ్బు, పెర్ఫ్యూమ్ సబ్బు, ఆల్కహాల్ ఉత్పత్తులు మొదలైన వాటికి పూర్తిగా దూరంగా ఉండండి. ఇవి ఖచ్చితంగా మీ శరీరం దాని సహజ నూనెను కోల్పోయేలా చేస్తాయి.

నూనె స్నానం కొబ్బరి నూనెతో స్నానం చేయడం వల్ల ప్రయోజనం ఉంటుంది. అయితే, దీన్ని ఉపయోగించడం వల్ల బాత్రూమ్ చాలా జారుడు లేదా బాత్ టబ్ జారేలా ఉంటుంది, కాబట్టి దీనిని చాలా జాగ్రత్తగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

చర్మాన్ని రుద్దవద్దు స్పాంజ్‌లు, స్క్రబ్ బ్రష్‌లు, గుడ్డలు మొదలైన వాటిని ఉపయోగించి చర్మాన్ని రుద్దడం మానుకోండి. మీరు వాటిని పూర్తిగా నివారించకూడదనుకుంటే, వాటిని తక్కువగా ఉపయోగించండి. స్నానం చేసిన తర్వాత, అదే కారణంతో మీ చర్మాన్ని మెల్లగా పొడి చేయండి. టవల్ తో చర్మాన్ని రుద్దకండి.

మాయిశ్చరైజర్ ఉపయోగించండి స్నానం చేసిన తర్వాత లేదా చేతులు కడుక్కున్న వెంటనే మాయిశ్చరైజర్‌ను అప్లై చేయండి. ఇది మీ చర్మ కణాల మధ్య ఖాళీని తగ్గిస్తుంది మరియు తేమను నిలుపుకుంటుంది. ఇది చర్మాన్ని మంచి స్థితిలో ఉంచుతుంది.

పెట్రోలియం జెల్లీ/క్రీమ్ పెట్రోలియం జెల్లీ లేదా ఇతర క్రీమ్‌ను ప్రభావిత ప్రాంతానికి పూయడం వల్ల కొంత జిగట ఏర్పడుతుంది. కాబట్టి దీన్ని తగ్గించుకోవడానికి, పెట్రోలియం జెల్లీ లేదా క్రీమ్‌ను కొద్ది మొత్తంలో తీసుకుని, ప్రభావిత ప్రాంతంపై అప్లై చేయడం వల్ల రెండు చేతులు మరియు ప్రభావిత ప్రాంతం అంటుకోకుండా ఉంటుంది.

చాలా గట్టిగా గీతలు పడకండి చర్మంపై ఎప్పుడూ గీతలు పడకుండా మాయిశ్చరైజర్‌ని ఉపయోగించడం ద్వారా ఎక్కువ సమయం దురదను నియంత్రించవచ్చు. ప్రభావిత ప్రాంతంలో చల్లటి నీటిని అప్లై చేయడం వల్ల దురద నుండి ఉపశమనం పొందవచ్చు.

ఇతర మార్గాలు: శీతాకాలం మరియు వేసవి సీజన్లలో సన్‌స్క్రీన్ అప్లై చేయడం ప్రయోజనకరం. షేవింగ్ చేయడానికి ముందు, కొన్ని నిమిషాల ముందు షేవింగ్ క్రీమ్ లేదా జెల్ మొదలైనవాటిని ముఖానికి రాసుకోండి మరియు కొంత సమయం తర్వాత షేవ్ చేయండి. బట్టలకు సువాసన లేని డిటర్జెంట్ ఉపయోగించండి మరియు ఫాబ్రిక్ సాఫ్టనర్ మొదలైన వాటిని ఉపయోగించకుండా ఉండండి. ఉన్ని వంటి చర్మానికి చికాకు కలిగించే దుస్తులను ధరించడం మానుకోండి.

# చిన్న వయస్సుకే గుండెపోటు



ఇటీవలి కాలంలో గుండెపోటు సమస్య తీవ్రమౌతోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణలే పోతున్నాయి. మరీ ముఖ్యంగా గుండెపోటు వయస్సుతో నిమిత్తం లేకుండా వెంటాడుతోంది. చిన్న వయస్సుకే గుండెపోటు సమస్య రావడానికి కారణాలేంటో పరిశీలిద్దాం...

మనిషి ప్రాణం ఉందా లేదా అనేది గుండె చప్పుడుతోనే తెలుస్తుంది. ఆ చప్పుడు ఆగిందంటే ప్రాణం పోయినట్టే. అందుకే గుండెను ఎప్పుడూ చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. గుండె ఆరోగ్యంగా ఉన్నంతవరకూ గుండెపోటు సమస్య రాదు. ముఖ్యంగా డయాబెటిస్ రోగుల్లో గుండెపోటు ముప్పు ఎక్కువగా ఉంటుంది. చెడు ఆహారపు అలవాట్ల కారణంగానే గుండె సమస్యలైనా, డయాబెటిస్ ముప్పైనా తలెత్తుతుంది. రెండూ ఒకదానికొకటి ప్రభావితమై ఉంటాయి. డయాబెటిస్ రోగుల్లో బ్లడ్ షుగర్ స్థాయి సరిగ్గా లేకపోతే..బ్లడ్ ప్లెషర్ పెరుగుతుంది.

**చిన్న వయస్సుకే గుండెపోటు సమస్య ఎందుకు:** ప్రస్తుతం చాలామందిలో వయస్సుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్య తలెత్తుతోంది. దీనికి కారణాలు చాలా ఉంటాయి. అందులో ప్రధానంగా డయాబెటిస్,చెడు ఆహారపు అలవాట్లు, రక్తపోటు ఉంటాయి. ముఖ్యంగా డయాబెటిస్ రోగులు మరింత జాగ్రత్తగా ఉండాలి. లేకుంటే గుండెపోటు ఎప్పుడూ వెంటాడుతూనే ఉంటుంది. బ్లడ్ షుగర్ ఎక్కువైతే రక్తపోటుకు కారణమౌతుంది. అధిక రక్తపోటు గుండెపోటుకు దారితీస్తుంది.

**కొలెస్ట్రాల్ కారణం:** చెడు ఆహారపు అలవాట్ల కారణంగా 35 ఏళ్ల వయస్సుకే కొలెస్ట్రాల్ ప్రధాన సమస్యగా మారుతుంది. డయాబెటిస్ సమస్య లేకపోయినా..కొలెస్ట్రాల్ ఉంటే అది గుండెపోటుకు కారణం కాగలదు. కొలెస్ట్రాల్ నియంత్రణ చాలా అవసరం. మసాలా అధికంగా ఉన్న తిండికి దూరంగా ఉండాలి. శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగితే..బ్లడ్ క్లాట్స్ వచ్చి..హార్ట్ ఎటాక్‌కు దారి తీస్తుంది.

మరో కారణం ఒత్తిడి. ఆధునిక జీవనశైలి, బిజీ ప్రపంచం కారణంగా చాలామంది 25-30 ఏళ్ల వయస్సు నుంచే తీవ్రమైన ఒత్తిడికి లోనవుతుంటారు. ఫలితంగా మనకు తెలియకుండానే బ్లడ్ షుగర్, బ్లడ్ ప్రెషర్ సమస్యలు తలెత్తుతాయి. ఈ పరిస్థితుల్లో స్మోకింగ్, మద్యం అలవాట్లుంటే గుండెపోటు సమస్య అధికమౌతుంది. డయాబెటిస్ ఉన్నప్పుడు గుండెపోటు ముప్పు నుంచి తప్పించుకోవాలంటే..బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉండాలి. శరీర బరువు కూడా అదుపులో ఉండాలి. పరిమితంగా వ్యాయామం చేయాలి. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రయత్నించాలి. వ్యాయామం కూడా మితంగా ఉండాల్సిన అవసరముంది.

# ఈ ఆహారాలను రాత్రి సమయంలో తింటున్నారా..?



ఆరోగ్యం బాగుండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారాలు తీసుకోవడం ఉత్తమం. ఇప్పుడున్న జీవనశైలి కారణంగా చాలా మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని అధిగమించాలంటే పోషకాలున్న ఆహారం తీసుకోవడం మంచిదంటున్నారు వైద్య నిపుణులు. అయితే కొన్ని ఆహారాలు ఎప్పుడు పడితే అప్పుడు తీసుకోకూడదు. ఉదయం కొన్నింటిని తీసుకుంటే రాత్రి సమయాల్లో కొన్నింటిని తీసుకోవాలి. అలాగే కొన్ని ఆహారాలకు రాత్రుల్లో దూరంగా ఉండటం మంచిది. మరికొన్ని ఆహారాలను ఏ సమయంలోనైనా తీసుకోవచ్చు. మన ఆరోగ్యానికి పనికొచ్చే కొన్ని టిప్స్ గురించి వైద్యులు వివరిస్తున్నారు. అందులో కొన్నింటిని మీకు తెలియజేస్తున్నాము.

రాత్రి సమయంలో తినకూడని ఆహారాలు: బిర్యానీ, మసాల ఆహారాలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా బిర్యానీ వంటి వాటికి రాత్రిపూట దూరంగా ఉండాలి. చికెన్, మటన్ బిర్యానీలను అస్సలు తినకూడదు. ఇది ఆరోగ్యానికి నష్టాన్ని కలిగిస్తాయి. వీటిలో కొవ్వు క్యాలరీలు ఎక్కువగా ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అందుకే జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది అంతేకాదు రాత్రి సమయంలో వీటిని తినడం వల్ల సరిగ్గా జీర్ణం కావు.

బంగాళ దుంపలు: బంగాళదుంపలలో కార్బోహైడ్రేట్లు అధికంగా ఉంటాయి. వీటిని రాత్రుళ్లు తీసుకోకూడదు. శరీరానికి కావాల్సిన శక్తిని తక్కువ సమయంలో అందించే గుణం కలిగిన బంగాళదుంపలను బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకోవడం మంచిది.

# పసుపుతో పాలు తాగుతున్నారా..?



పసుపు పాలు తాగడం చాలా మంచిది. కానీ, కొంతమంది మాత్రమే పసుపు రంగులో ఉన్న పాలు తాగకూడదు. అందరూ ఇష్టపడే ఆవు పాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. చాలా మందికి టీ, కాఫీలలో పాలు చాలా ముఖ్యమైన మూలం. సాధారణ పాలు తాగడం కంటే పసుపు పాలు తాగడం మంచిది. పసుపు పాలలో ప్రొటీన్, కాల్షియం, విటమిన్ బి వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అయితే, పసుపు పాలు అందరికీ సరిపోతాయని చెప్పలేము. ఇది కొందరికి హాని కలిగిస్తుందని పోషకాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు పసుపు పాలు తాగడం మానుకోవాలి. పసుపులో ఆక్సలేట్ ఉండటం వల్ల కిడ్నీకి సంబంధించిన వ్యాధులు తీవ్రమై తీవ్ర ప్రభావాలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. కడుపు ఉబ్బరం, కడుపులో మంట వంటి జీర్ణ సమస్యలు ఏవైనా ఉన్నా, పసుపు పాలు తాగకుండా ఉండటం మంచిది. ఎందుకంటే పసుపు రంగుతో ఉన్న పాలు తాగడం వల్ల జీర్ణ సమస్యలు పెరుగుతాయి.

పసుపు పాలు తాగడం వల్ల శరీరం ఐరన్‌ను గ్రహించే సామర్థ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా, శరీరంలో హిమోగ్లోబిన్ పరిమాణం పెరగకపోవచ్చు. కాబట్టి రక్తహీనతతో బాధపడేవారు పసుపు రంగులో ఉన్న పాలు తాగడం మానుకోవాలి.

రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా ఉన్న రోగులు ఎప్పుడూ పసుపు పాలు తాగకూడదు. ఎందుకంటే పసుపులో ఉండే కర్క్యుమిన్ రక్తంలో చక్కెర స్థాయిని మరింత తగ్గిస్తుంది. అందువల్ల, రక్తంలో చక్కెర తక్కువగా ఉన్న రోగులలో సమస్య మరింత తీవ్రమవుతుంది.

## ఎంపీపీచే జగన్ ఇళ్ల పరిశీలన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జగనన్న కాలనీ లబ్ధిదారులు ఇళ్ళ నిర్మాణం వేగవంతం చేయాలని అనకాపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు అన్నారు మండలంలో గల వేట జంగాల పాలెం గ్రామపంచాయతీ జగనన్న కాలనీ లబ్ధిదారులతో శనివారం ఆయన మాట్లాడారు. ఎంపీపీ సూరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ఇల్లు లేని నిరుపేదలకు స్థలం మంజూరు చేసి చేసింది, పట్టాలు ఇచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నా కూడా కొందరు లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం చేపట్టకుండా ఆలస్యం చేస్తున్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలంతో పాటు లక్ష 80 వేల రూపాయలను ఇస్తుంది అలాగే ఇసుక, సిమెంటు ,ఐరన్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఎంపీడీవో కే ధర్మారావు మాట్లాడుతూ త్వరగా ఇల్లు పనులు ప్రారంభించక పోతే ఆ స్థలాన్ని వేరే లబ్ధిదారునికి కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, గ్రామ కార్యదర్శి ,ఇంజనీరింగ్ అసిస్టెంట్, వైఎస్ఆర్సిపి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ గా ధూళి రఘు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ12 వ వార్డు ప్రాంతానికి చెందిన వైయస్ ఆర్ సి పి నాయకులు ధూళి రఘు కు ఆంధ్ర రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని సమర్ధవంతంగా నెరవేరుస్తారని, రాబోవు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు సాయ సక్తుల కృషి చేస్తానని అన్నారు. నాకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఉమ్మడి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ సుబ్బారెడ్డి , వేణుంబాక విజయసాయి రెడ్డి, ఐటీ విభాగం మంత్రి భారీ పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ , శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ , విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త, వి.ఎం.ఆర్.డి.ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావు, వివిధ కార్పొరేటర్లకు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లకు అభినందనలు తెలియజేసుకుంటున్నాను.

## మాతృ మరణాలు జరుగకుండా పటిష్ట చర్యలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ప్రసవ సమయంలో మాతృ మరణాలుపై తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన సమీక్షించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు తగిన శిక్షణ, సలహాలు సూచనలు ఆదేశాలు జారీ చేయాలన్నారు. భౌగోళికంగా ఏ ప్రదేశంలో ఎక్కువగా గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో గుర్తించాలన్నారు. రక్తహీనత, గర్భస్థ సమస్యలపై స్త్రీలకు క్షుణ్ణమైన అవగాహన కల్పించాలన్నారు. సమస్యలు ఎదుర్కొంటున్న గర్భిణుల విషయంలో తగిన వైద్యం అందిస్తూ వారి బంధువులకు కూడా పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వైద్య సలహాలను తప్పక పాటించే విధంగా తెలియజేస్తూ అవసరమైతే వారికి నచ్చజెప్పేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహాయం తీసుకోవాలన్నారు. ఎక్కువ ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్న గర్భిణులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తగిన సమయంలో ఉత్తమ వైద్యం అందేందుకు దగ్గరలో ఉన్న జిల్లా ఆస్పత్రులకు పంపించాలన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అవసరమైన ప్రాంతాలలో ఏఎన్ఎం ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా శివారు ప్రాంతాల గ్రామాలలో పర్యటనలు చేసి వారికి తగిన సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ ఏ హేమంత్, సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రావణ్ కుమార్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఉషారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ రామ్మోహన్, డి ఐ ఓ డాక్టర్ మురళీకృష్ణ, ఏడిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శారదాబాయి, జిల్లాలోని సిహెచ్ సి, పీహెచ్సీల డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డివిఎన్ కళాశాలలో దిశా యాప్‌పై వివరణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర యువజన సర్వీసుల విభాగం ఆధ్వర్యంలో స్థానిక డివిఎన్ డిగ్రీ కళాశాలలో దిశా యాప్, విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ లపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై కే దివ్య, కే సావిత్రి మాట్లాడుతూ దిశా యాప్ ద్వారా తప్పుగా ప్రవర్తించే అబ్బాయిల నుంచి అమ్మాయిలకు రక్షణ లభిస్తుందని, అమ్మాయిలపై జరుగుతున్న అకృత్యాల పై అవగాహన కలిగి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఇదే కాకుండా ప్రస్తుతం ఇంటర్నెట్ విస్తృతంగా ఉపయోగిస్తున్న తరుణంలో ఆన్లైన్ మోసాలు ఎలా జరుగుతున్నాయో విద్యార్థులకు వివరించారు. ఈ ఆన్లైన్ మోసాల ద్వారా విద్యార్థులు తమ విలువైన ప్రాణాలను తీసుకొని తల్లిదండ్రులకు తీరని బాధను మిగిలుస్తున్నారని అటువంటి మోసాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా యుక్త వయసులో ఉన్న అమ్మాయిల విషయంలో ప్రేమ అనే వల వేసి మోసం చేస్తున్నారని అటువంటి వారు ఎదురైనప్పుడు దిశ యాప్ ద్వారా సమాచారం అందిస్తే రక్షణ పొందవచ్చని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కోరుబిల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని ఉద్దేశంతో తల్లిదండ్రులు కష్టపడి వారిని కళాశాలకు పంపిస్తుంటే విద్యార్థులు చిన్నచిన్న విషయాలకు మనస్థాపం చెంది వారి అమూల్యమైన ప్రాణాలను తీసుకుంటున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సర్వీసుల విభాగం మేనేజర్ బి నూకరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఇటువంటి విషయాలపై అవగాహన కలిగించే విషయంలో ఎంతో కృషి చేస్తున్నదని యువత ఈ విషయాలను గుర్తు పెట్టుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఎస్కే జమీర్, కే రాజేష్, వై శ్యామల,జి సౌజన్య ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేచే సిమ్మెంట్ రోడ్డుకు శంకుస్థాపన

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డు లో శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల కి స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి,87 వార్డు వార్డు కార్పొరేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. టీజీఆర్ నగర్ నుండి సిద్దార్థ్ నగర్ కి వెళ్లే రోడ్డు 19.89 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం కి మరియు వార్డు పరిధిలో సుమారు 6 లక్షల రూపాయలు తో వేసిన చేతి పంపులు (హ్యాండ్ బోర్స్ ) ప్రారంభించారు. ఈ సందర్భంగా బోండా జగన్నాధం మాట్లాడుతూ వార్డు అభివృద్దే నా లక్ష్యం గా పని చేస్తానని జీవీఎంసీ నిధులు తో మరింతగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు రాజన్ రాజు. సత్తిబాబు, విజయరామరాజు.కళ్లేపల్లి శ్రీనివాస్, వర్రె రాంబాబు, భాగ్యలక్ష్మి, దొగ్గ పెంటయ్య.తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నమయ్య 615వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో అన్నమాచార్య వాగ్గేయ వరదాయని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో అన్నమాచార్య 615 వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. స్థానిక రింగ్రోడ్డులోనున్న పెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అన్నమాచార్య వాగ్గేయ వరదాయని వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి, లక్ష్మి ఆధ్వర్యంలో దినదిన ప్రవర్తమానమై అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. తాళ్లపాక అన్నమాచార్య తెలుగు మొట్టమొదటి వాగ్గేయకారులని,పద కవిత పితామహులని, తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన అన్నమాచార్య 32 వేలకు పైగా సంకీర్తనలు రచించి మన తెలుగు వారి ఖ్యాతిని ఈ ప్రపంచానికి చాటారని అన్నారు. తెలుగులో సంకీర్తనలు రాయడమే కాకుండా స్వయంగా రచించి గానం చేసినటువంటి ప్రపంచంలోనే ప్రధమ సంకీర్తన ఆచార్యులు అన్నమాచార్యులు అని అన్నారు. . ఈ సందర్భంగా అన్నమాచార్య వాగ్గేయ వరదాయని బృందం వ్యవస్థాపకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి దంపతులను రత్నాకర్ పట్టు వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వాగ్గేయ వరదాయని బృందం సభ్యులు అన్నమయ్య కీర్తనలు ఆలపించారు.

## నాయుడుపాలెంలో ఘనంగా గణపతి పూజలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడు పాలెం గ్రామంలో కొలువైవున్న శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దేవాలయం 5వ వార్షిక ఉత్సవము సందర్భంగా శనివారం ఉ 7 గం ల నుండి గ్రామ ప్రజల సహకారంతో , కూండ్రపు వీఆర్వో శ్రీను ఆధ్వర్యంలో గణపతి హెూమం,అభిషేకం ప్రత్యేక పూజలు. వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు స్వామివారి దర్శనం చేసుకొని, ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన ప్రారంభించారు. సుమారు 2000 మంది భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జార్జ్ సోరోస్ అసలు స్వరూపం

ఇక్కడ జార్జ్ సోరోస్ అనే వాడు కేవలం బయటికి వినిపిస్తున్న పేరు కానీ వెనక చాలా పేర్లు ఉన్నాయి కానీ అవి బయటికి రావు !

'' నరేంద్ర మోడీ భారత దేశం తో పాటు అంతర్జాతీయ ఇన్వెస్టర్ల నమ్మకాన్ని దెబ్బ తీసి భారత దేశాన్ని బలహీన పరుస్తున్నాడు '' ఇదీ ఈ రోజు జార్జ్ సోరోస్ నేరుగా భారత ప్రధానిని ఉద్దేశించి చేసిన విమర్శ ! ఇది నేరుగా హిండెన్ బర్గ్ రిపోర్ట్ ని ఆధారంగా చేసుకొని ఆదానీ ని మోడీ వెనకేసుకొస్తున్నాడు అనే పుకారుని ఇప్పటివరకు వివిధ వర్గాల ద్వారా అనిపిస్తూ ఇప్పుడు నేరుగా జార్జ్ సోరోస్ నోటి వెంట వచ్చాయి ! So ! గత ఆరేళ్లుగా సోషల్ మీడియాలో జార్జ్ సోరోస్ మీద బిజెపి అభిమానులు చేస్తూ వచ్చిన అభియోగాలు నిజమే అని తేట తెల్లం అయ్యింది !

మొదట నోట్ల రద్దు మీద ఆ తరువాత రాఫెల్ మీద రాహుల్ అండ్ కంపనీ చేసిన రాద్ధాంతం వెనుక జార్జ్ సోరోస్ ఉన్నాడు అని సోషల్ మీడియా లో బిజెపి అభిమానులు గట్టిగా చెప్తూ వచ్చారు కానీ అసలు జార్జ్ సోరోస్ నోటి నుండి ఎలాంటి మాట రాకుండా ఆరోపణలు చేస్తున్నారు బిజెపి అభిమానులు అని విమర్శించిన వాళ్ళకి ఈ రోజు జార్జ్ సోరోస్ నేరుగా మోడీ మీద చేసిన ఆరోపణల తో గతంలో బిజెపి అభిమానులు చేసిన అభియోగాలు నిజం అని నిరూపిస్తున్నాయి !

**వేదిక :** జర్మనీ లోని మ్యూనిచ్‌లోని హెూటల్ బేరిస్చర్ హాఫ్ [Hotel Bayerischer Hof in Munich]

**ఫిబ్రవరి 17,శుక్రవారం 2023.**

మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ [MSC] పేరుతో ప్రతీ సంవత్సరం మ్యూనిచ్ నగరంలో సమావేశాలు జరుగుతూ ఉంటాయి ! ఈ సమావేశాలకి ప్రపంచం నాలుమూలల నుండి (రష్యా, చైనా, ఇరాన్, వెనిజులా తప్ప) రాజకీయ ప్రముఖులు, మిలటరీ అధికారులు వస్తూ ఉంటారు. ఈ సంవత్సరం ఈ రోజు నుండి అంటే శుక్రవారం నుండి ఆదివారం వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఈ సమావేశం ఉంటుంది.

**%ఎవరు ఈ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ ని స్థాపించారు ?**

1963 లో ఎవాల్డ్-హెన్రిచ్ వాన్ క్లీస్ట్ Ewald-Heinrich von Kleist] అనే వ్యక్తి జర్మనీ లోని మ్యూనిచ్ నగరం కేంద్రంగా MSC అనే NGOని స్థాపించాడు. ప్రస్తుతం ఈ MSCకి చైర్మన్ గా క్రిస్టోఫ్ హ్యూస్గెన్ [Christoph Heusgen] వ్యవహరిస్తున్నాడు.

**MSC అనే NGO లక్ష్యం ఏమిటీ ?**

ఎలాంటి సరిహద్దులు లేని నిర్ణయాలని అమలు చేయడమే ! సరిహద్దులు లేని అంటే ప్రపంచంలో ఏ దేశంలో అయినా ఎలాంటి కార్యక్రమాన్ని అయినా అడ్డుకోవడం, ఎదుర్కోవడం, నిరసనలు తెలపడం అవసరం అయితే ఆయా దేశాల సహకారంతో బల ప్రయోగం చేయించడం. ఈ పనులకి ప్రజాస్వామ్య విలువలు కాపాడడం అనే ముద్దు పేరుని వాడుకుంటుంది ! సద్దాం హుస్సేన్ కి వ్యతిరేకంగా ముందు ఇరాక్ ప్రజలలో ద్వేషం పెంచి అది క్రమంగా హింసకి దారి తీసేలా రెచ్చగొట్టడం చేసి దానిని సద్దాం హుస్సేన్ అణిచివేయడానికి ప్రయత్నిస్తే అదిగో చూడండి సద్దాం హుస్సేన్ తన స్వంత ప్రజల మీద కాల్పులు జరిపిస్తున్నాడు అంటూ మరింత విద్వేషాన్ని రెచ్చగొట్టి ప్రజలలో ఎవరు అయితే సద్దాం హుస్సేన్ ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారో వాళ్ళకి డబ్బు,ఆయుధాలు సరఫరా చేసి సద్దాం హుస్సేన్ కి పక్కలో బల్లెం గా తయారుచేశారు.

ఇదంతా MSC తో పాటు జార్జ్ సోరోస్ కి చెందిన పలు NGO లు కలిసి పనిచేశాయి. సద్దాం హుస్సేన్ ని చంపడానికి ముందస్తు రంగం వీళ్ళు సిద్ధం చేస్తే తరువాత నాటో దేశాలతో పాటు అమెరికా ఇరాక్ మీద దాడి చేసి అంతిమంగా తమ లక్ష్యం నెరవేర్చుకున్నాయి.

మొదటి నుండి బిబిసి తో పాటు వెస్ట్రన్ మీడియా కూడా సద్దాం హుస్సేన్ కి వ్యతిరేకంగా పనిచేశాయి ! దుష్టుడు చచ్చాడు అనే విధంగా సద్దాం హుస్సేన్ ని ఉరి తీసిన తరువాత హెడ్ లైన్స్ పెట్టి మరీ దుష్ప్రచారం చేశాయి.

ప్రపంచానికి ప్రమాదకరమయిన 'మాస్ డిస్ట్రక్షన్ వేపన్స్ ' ని సద్దాం నిల్వ చేశాడనే ప్రచారాన్ని బాగా చేసి సద్దాం ని ఉరి తీసిన తరువాత అవేవీ లేవని చేతులు దులుపుకున్నాయి నాటో అమెరికా దేశాలు ! ఇదంతా మనకి తెలిసిన చరిత్రే !

వీళ్ళ అబద్ధాలకి ఆలంబనగా హాలీవుడ్ సినిమాలు తీసి అందులో సద్దాం హుస్సేన్ ని విలన్ గా చూపెట్టడం కూడా జరిగింది !

**ఇంతకీ సద్దాం చేసిన తప్పు ఏమిటీ ?**

అమెరికన్ పెట్రో డాలర్ ఆధిపత్యాన్ని ఎదిరించాడు. క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి చేసే దేశాలు కలిసి ఒక ఉమ్మడి కరెన్సీ ని సృష్టించి ఏ దేశం అయినా క్రూడ్ కొనాలి అంటే డాలర్ల కి బదులుగా కొత్త కరెన్సీ తో కొనాల్సి ఉంటుంది అనే ప్రతిపాదన చేశాడు బలంగా ! దీనిని లిబియా అధ్యక్షుడు మహమ్మద్ గడ్డాఫీ కూడా బలంగా మద్దతు తెలిపాడు ! మొదట సద్దాం హుస్సేన్ ఆ తరువాత 2011 లో మహమ్మద్ గడ్డాఫీ ని కూడా ప్రజల చేతే చంపించాయి నాటో అమెరికన్ దేశాలు. పనిలో పనిగా తమ ఆయుధాల పని తీరుని కూడా పరీక్షించుకొని వాటిని ఇతర దేశాలకి అమ్ముకున్నాయి నాటో అమెరికన్ దేశాలు. నిజానికి రాఫెల్ పని తీరు ఎలాంటిదో 2011 లో లిబియా మీద మొదట దాడి మొదలు పెట్టి తమ సత్తా చాటాయి కనుకనే మన దేశంతో పాటు ఈజిప్ట్,ఒమన్,ఖతార్, దేశాలు రాఫెల్ ని కొన్నాయి.

%నిజానికి సద్దాం హుస్సేన్ కానీ మహమ్మద్ గడ్డాఫీ లు ఇద్దరు దీర్ఘకాలంగా ఇరాక్,లిబియాలకి అధ్యక్షులుగా ఉన్నారు కానీ నాటో,అమెరికా లు ప్రచారం చేసినంత క్రూరులు కాదు. సద్దాం హుస్సేన్ హయాంలో ప్రజలు బాగానే ఉన్నారు. మహమ్మద్ గడ్డాఫీ హయాంలో లిబియా కూడా బాగుంది. అన్ని దేశాల అధ్యక్షులు,ప్రధానులు ఎలా అయితే తమ తమ దేశాలలో ఉండే ఉగ్రవాదాన్ని ఎలా అణిచివేస్తారో సద్దాం హుస్సేన్,మహమ్మద్ గడ్డాఫీ లు కూడా అదే పని చేశారు. కానీ వీళ్ళు ఇద్దరూ కూడా అమెరికా ఆధిపత్యాన్ని ప్రశ్నించిన వాళ్ళే !

ఇంతకీ ఇరాక్ లో కానీ లిబియాలో కానీ అశాంతిని కలగ చేయడం వెనుక ఉన్నది MSC, జార్జ్ సోరోస్ లు వీళ్ళ NGOలు ! పశ్చిమదేశాల ప్రయోజనాలకి భంగం కలిగించే ఎలాంటి దేశాన్ని అయినా వీళ్ళు ఇలానే నాశనం చేస్తారు అన్నది గమనార్హం !

**ఈ రోజు మ్యూనిచ్ లో మొదలయిన MSC ఉద్దేశ్యం ప్రధానంగా దేని కోసం ?**

ఉక్రెయిన్ కి అధునాతన యుద్ధ విమానాలని ఇవ్వాలి అనే అజెండా తో ప్రారంభం అయ్యాయి.

ఇప్పటి వరకు ఉక్రెయిన్ కి ఇచ్చిన జర్మనీ,అమెరికా ఆర్టీలరీ వేపన్స్ వల్ల ఆశించిన ప్రయోజనం చేకూరలేదు ! రష్యా వీటిని ఎదుర్కుంటూనే వస్తున్నది. అలా అని రష్యా నష్ట పోలేదు అన్నది కూడా నిజం కాదు. రష్యా నష్టపోతూనే ఉన్నది కానీ ప్రతిష్ట కి పోయి కొనసాగిస్తూ ఉన్నది.

రష్యన్ Mig -29 లు ఇటు రష్యాతో పాటు అటు ఉక్రెయిన్ లో కూడా ఉన్నాయి కానీ రష్యా పోయిన సంవత్సరం కంటే గత రెండు నెలలుగా తన Mig-29 లని అప్గ్రేడ్ చేస్తూ రావడం వలన ఉక్రేనియన్ MiG-29 లని నాశనం చేస్తూ వచ్చింది. ఇక సుఖోయ్ Su-27 జెట్ ఫైటర్స్ కూడా రెండు దేశాల దగ్గర ఉన్నా రష్యా తన Su-27 ల ని కూడా అప్గ్రేడ్ చేయడం తో గత రెండు నెలల నుండి పై చేయి సాధిస్తూ వచ్చింది. ఒకప్పటి సోవియట్ యూనియన్ లో భాగంగా ఉన్న ఉక్రెయిన్ కి సోవియట్ విచ్ఛిన్నం జరిగినప్పుడు Mig -29 లు, Su-27 లు భాగ పంపిణీ లో భాగంగా ఉక్రెయిన్ కి ఇవ్వడం జరిగింది కానీ తరువాత వీటిని అప్గ్రేడ్ చేయడం ఉక్రెయిన్ వల్ల కాలేదు అలాగే రష్యా కూడా ఆర్ధికంగా బాగాలేదు కాబట్టి అప్గ్రేడ్ చేయడం మీద దృష్టి పెట్టలేకపోయింది. కానీ రష్యా మాత్రం Mig -35, సూబ-30, Su-35 లని డెవలప్ చేసుకుంది. ప్రస్తుతం ఉక్రెయిన్ దగ్గర Su-30,Su -35 లని ఎదుర్కొనే జెట్ ఫైటర్స్ లేవు. గత మూడు నెలలుగా జెలెన్స్కీ తమకి అమెరికన్ ఫ్రాన్స్ దేశాల అధునాతన జెట్ ఫైటర్స్ ఇవ్వమని అడుతున్నాడు. అమెరికన్ F-16 లేదా F-15 లు ఇవ్వమని డిమాండ్ చేస్తున్నాడు జెలెన్స్కీ. అయితే ఫ్రాన్స్ మాత్రం తన రాఫెల్ లని ఇవ్వడానికి నిరాకరించింది.

గత కొంత కాలంగా జో బిడెన్ మంత్రాంగం ఉక్రెయిన్ కి F-16 లు ఇవ్వాలా వద్దా అనే మీమాంస చేస్తూనే ఉంది కానీ అది నేరుగా రష్యాని మరింత రెచ్చగొట్టే చర్యకి తావిచ్చినట్లుగా ఉంటుందని సందేహిస్తున్నది అమెరికా !

MSC, జార్జ్ సోరోస్ లు ఈ రోజు జరిగిన సమావేశపు అజెండా లో భాగంగా ఉక్రెయిన్ లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం నాటో దేశాలతో పాటు అమెరికా కూడా అధునాతన జెట్ ఫైటర్స్ ని ఉక్రెయిన్ కి ఇవ్వాల్సిందే అని పట్టుపడుతున్నాయి రెండు NGO లు.

మరి జార్జ్ సోరోస్ మోడీ మీద విమర్శలు ఎందుకు చేశాడు నేరుగా ?

దీని గురుంచి తెలుసుకోవాలి అంటే ఒక వారం వెనక్కి వెళ్ళి తీరాలి !

భారత్ మీద అమెరికా ఆర్ధిక ఆంక్షలు విధించాలి అని జెలెన్స్కీ డిమాండ్ చేశాడు !

రష్యా తో యుద్ధం వలన పూర్తిగా దివాళా తీసిన ఉక్రెయిన్ కి నామ మాత్రపు అధ్యక్షుడిగా ఉన్న జెలెన్స్కీ భారత్ మీద ఆంక్షలు విధించాలి అనే డిమాండ్ ఎలా చేయగలుగుతాడు?

సరిగా ఈ రోజు మొదలయిన MSC కి కంటే వారం క్రితం జెలెన్స్కీ చేత వ్యూహాత్మకంగా ప్రకటన చేయించాడు జార్జ్ సోరోస్ !

**భారత్ మీద ఎందుకు అమెరికా ఆర్ధిక ఆంక్షలు విధించాలి ?**

రష్యా నుండి మన దేశం ముడి చమురుని తక్కవ ధరకి కొని దానిని శుద్ధి చేసి డీజిల్,పెట్రోల్ మరియు ఇతర పెట్రోలియం ఉత్పత్తులని యూరోపు తో పాటు అమెరికా కి కూడా సరఫరా చేస్తున్నది. ఇదంతా మోడీజీ చేస్తున్నాడు అనేది అభియోగం ! పుతిన్ మోడీజీ లు కలిసి కుట్ర పన్నుతున్నారు అని జెలెన్స్కీ చేత ప్రకటన చేయించారు. ఇది ప్రారంభం ! ఈ తరహాలోనే ముందు ఇరాక్ మరియు తరువాత లిబియాలో కూడా చేశారు.

**పాకిస్థాన్ కి పుతిన్ తీవ్ర స్వరంతో హెచ్చరిక చేశాడు!**

1990 లో ఉక్రెయిన్ పాకిస్థాన్ కి T-80 UD యుద్ధ టాంకులని అమ్మింది. తరువాతి కాలంలో విడి భాగాలకి సంబంధించి కొన్ని టెక్నాలజీ లని ఇచ్చింది ఉక్రెయిన్. పాకిస్థాన్ తమ T-80 UD టాంక్ లకి విడిభాగాలు మరియు దానిలో వాడే షెల్స్ ని కూడా తయారుచేస్తున్నది. అయితే ఇప్పుడు ఉక్రెయిన్ లో యుద్ధ%శి% జరుగుతున్నందు వల్ల షెల్స్ తో పాటు విడిభాగాలు ఉక్రెయిన్ కి సరఫరా చేస్తూ బదులుగా ఉక్రెయిన్ నుండి ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నది.

పుతిన్ ఆల్రెడీ ఉక్రెయిన్ లో ఉన్న యుద్ధ టాంకులు తయారుచేసే ఫాక్టరీలని ధ్వంసం చేశాడు కానీ పాకిస్థాన్ సరఫరా చేస్తున్న విడి భాగాలతో పాటు షెల్స్ ని వాడి మరీ రష్యా మీద ఎదురు దాడికి దిగుతున్నది. దాంతో పుతిన్ పాకిస్థాన్ ని ఉద్దేశించి తీవ్ర హెచ్చరిక చేశాడు. మరో వైపు రష్యా నుండి చవకగా చమురు దిగుమతి చేసుకోవడానికి ఇమ్రాన్ ఉన్నప్పుడే ఒప్పందం జరిగినా అది ఇంకా కార్య రూపం దాల్చలేదు కానీ ఇప్పటికీ పాకిస్థాన్ అడుగుతూనే ఉన్నది తమకి చమురు సరఫరా చేయమని కానీ ఇంకో వైపు ఉక్రెయిన్ కి T-80 విడి భాగాలు సప్లై చేస్తూనే ఉన్నది.

పుతిన్ హెచ్చరిక చేసి వారం రోజులు అవుతున్నది ! అవసరం అనిపిస్తే పుతిన్ పాకిస్థాన్ మీద కూడా దాడి చేయగల మొండి వాడు అన్న సంగతి తెలిసిందే !

రష్యాని లొంగ దీసుకోవాలి అంటే ముందు మోడీజీ ని భారత్ ని దెబ్బ తీయాలి !

## VAIBHAVA FOODS

| | |
|---|---|
| పచ్చ అవకాయ..... | రూ. 900/ |
| Kaya Avakaya..... | రూ. 700 |
| దోస అవకాయ...... | రూ. 500/- |
| మామిడి ముక్కల పచ్చడి... | రూ. 600/- |
| ఆవకాయ | రూ. 600/ |
| మాగాయ | రూ. 700/- |
| టొమాటో | రూ. 500/- |
| పులిహోర ఆవకాయ | రూ. 500/- |
| గోంగూర.... | రూ. 600/- |
| నిమ్మకాయ.. | రూ. 600/- |
| పండుమిర్చి.... | రూ. 500/- |
| చింతకాయ.... | రూ. 600/- |
| Chintha thokku...... | రూ. 450/ |
| ఉసిరి ఆవకాయ. | రూ. 500/- |
| ఉసిరి తొక్కు పచ్చడి.. | రూ. 600/- |
| కాకరకాయ ఆవకాయ.. | రూ. 500/- |
| Drumstick Avakaya | రూ. 500/- |
| టమోటా పండు మిర్చి. | రూ. 500/- |
| అల్లం | రూ. 500/- |
| మామిడి అల్లం | రూ. 500/- |
| కందిపొడి | రూ. 600/- |
| ఇడ్లీ పొడి... | రూ. 600/- |
| కరివేపాకు పొడి... | రూ. 600/- |
| చారుపొడి... | రూ. 600/- |
| కారపుపొడి..... | రూ. 600/- |
| సాంబార్ పొడి. | రూ. 600/- |
| పల్లీల పొడి....... | రూ. 600/- |
| వెల్లుల్లికారం...... | రూ. 600/- |
| Putnala పప్పుపొడి.. | రూ. 600/- |

షిప్పింగ్ అదనము..

స్వయముగా చేస్తాము.

అన్నీ ఇంటినుంచే చేసి పంపుతాం.

నిల్వ ఉండటానికి రసాయనాలు కానీ రంగులు కానీ కలపం.

ఎటువంటి వివాదాలు లేవు.

ఎప్పటికప్పుడు చేస్తాము.

Most trusted brand in the market..

మా అడ్రస్..

వైభవ ఫుడ్స్,

102, మిథిలా apts, vv నగర్,

కూకట్ పల్లి,

హైదరాబాద్.500072.

ఇవి కాకుండా ఇంకా ఏ pickle or powder కావాలన్నా చేసి ఇవ్వగలం.

ఫోన్ నంబర్. 7032752421


# ఇంధన వినియోగంపై హెచ్‌పీసీఎల్ వాకథాన్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు R.K.బీచ్ రోడ్‌లో, హెచ్‌పీసీఎల్-సాక్ష్యం 2023గా పేరు పెట్టబడిన 'నెట్ జీరో' ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన కల్పించేందుకు వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి భారతదేశంతో పాటు ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణ కోసం ఇంధన పరిరక్షణ ఆవశ్యకత గురించి పౌరులకు అవగాహన కల్పించడానికి ఇది జరుగుతుంది.

HPCL మేనేజ్‌మెంట్ ఇంధన పొదుపు కార్యకలాపాల యొక్క ప్రాముఖ్యత & ప్రయోజనాల గురించి అందరికీ వివరించింది, అలాగే ఇంధన సామర్థ్య సాంకేతికతలు మరియు పద్ధతులను అనుసరించడాన్ని ప్రోత్సహించడం.

మన దేశ పురోగమనం కోసం ఈ కొరత వనరుల ఇంధనం మరియు సరఫరాలను ఎక్కువ కాలం భద్రపరుస్తామని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. అందరూ ప్లకార్డులు పట్టుకుని బీచ్ రోడ్డులో కిలోమీటరు మేర నడిచి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా HPCL DGM సేల్స్ SCLZ శ్రీ సి.మురళీ కృష్ణ & DGM VLRO శ్రీ. ఎ.సుందర వదన్, డిజిఎం విఎస్‌ఎల్‌టి ఎ.కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ఇంకా సీనియర్ ఏరియా సేల్స్ మేనేజర్ వి.పవన్ కుమార్, హెచ్‌పిసిఎల్ సిబ్బంది, హెచ్‌పి గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, డెలివరీ బాయ్స్, హెచ్‌పి పెట్రోల్ బంక్ సిఎస్‌ఎ సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకం

**విజయనగరం:** ప్రజాస్వామ్య పరిరక్షణలో న్యాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని, దాని ప్రాధాన్యత, ప్రాముఖ్యత కేశవానంద భారతి కేసులో వెలువడిన తీర్పు ద్వారా సుస్పష్టం అయ్యిందని దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ ప్రథమ వైస్ ఛాన్సలర్ ప్రొ. వై. సత్యనారాయణ పేర్కొన్నారు. రాజ్యాంగం అంటే రాతి బొమ్మ కాదని.. భారతీయుల ఆత్మ అని అవసరానికి అనుగుణంగా మారితేనే దాని ప్రాభవం, గౌరవం మరింత పెరుగుతాయని, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మార్పులు చేర్పులు చేసుకుంటేనే ప్రయోజనాలు అందరికీ అందుతాయని అభిప్రాయపడ్డారు. కేశవానంద భారతి కేసుకు సంబంధించి 1973లో వెలువడిన తీర్పు అనంతరం వచ్చిన ఎన్నో తీర్పులకు ఆధారమైందని, యువ న్యాయవాదులకు, న్యాయమూర్తులకు మార్గదర్శిగా నిలిచిందని పేర్కొన్నారు. కేశవానంద భారతి కేసు 50 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కోర్టులో శనివారం ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ప్రొ. వై. సత్యనారాయణ హాజరై ప్రసంగించారు.

రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని మార్చకుండా తగినన్ని సార్లు సవరణలు తీసుకురావొచ్చనే అంశంపై తీర్పు వెలువడిందని, దాని అనంతరం భారత రాజ్యాంగానికి పూర్తి స్థాయిలో సరైన రక్షణ లభించిందని అన్నారు. తీర్పు వెలువడిన తొలినాళ్లల్లో ఈ కేసు తాలూక ప్రాధాన్యత అందరికీ అర్థం కాలేదని రానురాను అర్థమయ్యిందని ప్రాచుర్యం సంతరించుకొందని గుర్తు చేశారు.







# సచివాలయ కార్యదర్శులకు మేయర్ పాఠాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరంలో సచివాలయ కార్యదర్శులు ప్రజలకు సేవలు అందించుటకు సచివాలయాలలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని, అశ్రద్ధ కనపరచిన వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. శనివారం ఆమె శివాజీ పార్క్ సమీపంలో ఆదర్శనగర్ వద్ద 1086101, 103 సచివాలయాలలో తనిఖీలు నిర్వహించారు.

ఈ సచివాలయాల తనిఖీలలో నగర మేయర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు, ప్రజా సమస్యలు పరిష్కరించుటకు, మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి నిరుద్యోగులకు సచివాలయ కార్యదర్శులుగా ఉద్యోగాలను కల్పించారన్నారు. సచివాలయ కార్యదర్శులు యూనిఫారం ధరించి పూర్తి స్థాయిలో విధులకు హాజరు కావాలన్నారు. సచివాలయ వ్యవస్థపై ప్రజలు ఎంతో భరోసాతో వారి సమస్యల పరిష్కారానికై సచివాలయాలకి వస్తుంటారన్నారు. ప్రజలను నిరాశ పరచకుండా సచివాలయ కార్యదర్శులు విధులు నిర్వహించాలని మేయర్ సూచించారు. అనంతరం హాజరు పట్టికలను తనిఖీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సచివాలయ వార్డు కార్యదర్శులకు మేయర్ సూచించారు.

### ఉమర్ ఆలీషా ఆశ్రమంలో
# వైశాఖ పౌర్ణమి సభ



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** మానవ కళ్యాణానికి దారితీసేదే త్రయీ సాధన అని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి అనుగ్రహభాషణ చేశారు. ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణం లో పీఠాధిపతి డా ఉమర్ ఆలీషా స్వామి వారి అధ్యక్షతన వైశాఖ పౌర్ణమి సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా స్వామి వారు మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో ఎక్కడ చూసినా ద్వేషం, పగ, అశాంతి, అసహనం, అసంతృప్తి, మానవ మారణ హోమం ద్వారా మానవ వినాశనం వైపు దారి తీస్తున్న దృష్టాంతాలు కనబడు చున్నవి. ఏ మతం అయితే మానవత్వపు విలువలు గురించి చెప్పదో అది మతమే కాదని అన్నారు. భగవంతుడు ప్రసాదించిన ప్రకృతిని కూడా మానవుడు నష్ట పర్చు చున్నాడు. ఇటువంటి ప్రస్తుత పరిస్థితులలో ప్రతీ మానవుడు ఆధ్యాత్మిక తాత్విక జ్ఞానం ద్వారా నైతిక విలువలు, మానవత్వపు విలువలు పెంపొందించు కావాలని డా. ఉమర్ ఆలీషా పిలుపు నిచ్చారు. మానవత్వపు విలువలు అచరించినప్పుడే తనలో ఉన్న జీవాత్మే పరమాత్మ అని అనుభవంలో గ్రహించ గల్గును. ఆధ్యాత్మిక జ్ఞాన స్థితిని ప్రసాదించేది త్రయీ సాధన అని డా ఉమర్ ఆలీషా అన్నారు. జ్యోతి ప్రజ్వలతో సభ ప్రారంభించ బడినది. అంతర్జాతీయ తాత్విక బాల వికాస్ చిన్నారులు కాకర్లపూడి ఉమా తపస్వి, రిషిత, మాన్విత్ రెడ్డి, జస్వంత్ మరియు భారతీయ తాత్విక బాల వికాస్ చిన్నారులు అభినవ్ చంద్రక్, గుంపా సూర్య లోహిత్, తోట మోహిత్, జూహిశ్రీ ప్రసంగాలు సభికులను అలరింప చేసినవి. యువతీ యువకులు శ్రీమతి రంది జ్యోతి, శ్రీ యర్రంశెట్టి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ తపస్సు అనగా త్యాగము, సాధన అని అన్నారు. సంగీత విభావరి కార్యక్రమాన్ని శ్రీమతి అనిశెట్టి ఉమా మహేశ్వరి నిర్వహించారు. పీఠాధిపతి డా. ఉమర్ స్వామి వారు 72 మందికి నూతనం గా మహా మంత్రోపదేశం చేశారు. విశాఖపట్నం శ్రీ మేడపాటి అయ్యప్పరెడ్డి శ్రీమతి భువన దంపతుల సహకారంతో ధ్యాన మందిరం వద్ద గల గులాబీ తోటలో దుక్కు దున్ని, కలుపు తీసే యంత్రాన్ని , యర్రంపలెం గ్రామానికి చెందిన శ్రీ ముత్యాల దుర్గా రావు శ్రీమతి వరలక్ష్మి దంపతుల సహకారం తో ఏర్పాటు చేసిన వాటర్ టేంకర్ ను, వి.వి.యస్. విద్యా సంస్థల అధినేత శ్రీ అనిశెట్టి కృష్ణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం ను స్వామి వారి అమృత హస్తాలతో ఆవిష్కరించారు. బ్రహ్మర్షి ఉమర్ ఆలీషా వారి సాహిత్యాన్ని పద్య పరిమళం యూ ట్యూబ్ చానెల్ లో ప్రతీ వారం ప్రసారం చేయడానికి, ముందుగా ఈశ్వరుడు అనే కావ్య ఖండిక తో స్వామి వారి అమృత హస్తాలతో ఆవిష్కరించారు. స్వామి UARDT web channelను కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సత్యనారాయణ , ప్రసాద వర్మ, కుమారి చింతపల్లి అమృతవల్లి, పీఠం కన్వీనర్ శ్రీ పేరూరి సూరిబాబుతదితరులు పాల్గొన్నారు.















VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999.